ఆంధ్ర సచిత్ర వారపత్రికలో
క్రొత్త మార్పులు
గమనించారా ?
మీ కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
. విశేషాలు చాలా ఉన్నాయి !!
తప్పకుండా వెంటనే చదవండి

12/3/64

ఆంధ్రపత్రిక

320390

Regd No. M 1118 FOUNDER · DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 50 • సంచిక 325

సోమవారం 2-3-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

మహేంద్రా దర్బార్ బత్తీ
MAHENDRA DURBAR BATTI
ESTD. 1945
INDRA PERFUMERY WORKS
P. B. NO. 23. KOLAR (MYSORE STATE)

చౌ, నెహ్రూలచర్చలకైకొలంబోరాజ్యాలపునఃప్రయత్నం

సిలోన్ దౌత్యవర్గాల ఊహ

సిరిమావోతో చర్చలలో చైనా ప్రధాని రాజీ ప్రతిపాదన

కొలంబో, మార్చి 1 :

కొలంబో ప్రతిపాదనలు ఆధారంగా భారతదేశంతో ముఖాముఖి సంప్రదింపులకు తన ప్రయత్నం కొనసాగించడానికి సిద్ధంగానే ఉన్నానని చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై సింహళ ప్రధాన మంత్రి శ్రీ మావోతో కలసి నిన్నచేసిన సంయుక్త ప్రకటనలో చెప్పడాన్ని బట్టి చౌ ఎన్ లై వైఖరి ఏమైనా అనుకూలంగా మారిందా అని దౌత్య పరిశీలకులు ఊహాగానం చేస్తున్నారు.

ఫిబ్రవరి 18 న చౌ–నెహ్రూ ప్రకటనలో "చైనా–భారతదేశాలు ముఖాముఖి సంప్రదింపులు జరపుకునేందుకు ప్రయత్నించగలవని ఒకిస్తున్నాం" అని మాత్రమే ఉంది

ఇప్పుడు దీనిని దీనితోపాటు సంయుక్త ప్రకటనలో–చైనా భారతదేశాలమధ్య రాజీకై ప్రయత్నాలను కొనసాగిస్తుందంటూ, సింహళ ప్రధాని చెప్పిన మాటలవలె బట్టిచూస్తే నెహ్రూ చౌఎన్‌లై సమావేశాకి, కొలంబో రాజ్యాలు మరికొంత ప్రయత్నంచేసే సూచనలు అన్నిస్తున్నవని దౌత్యవర్గాలవారు భావిస్తున్నారు

పరిష్కారానికి చౌఎన్‌లై ను ఒప్పించగలవనే శిస్తున్నామంటూ చౌ రాకకుముందు శ్రీమతి బండారనాయకే చేసిన ప్రకటనను కూడా వీరు ఉగ్రహిస్తున్నారు

రాజీప్రతిపాదన

కొలంబో మహాసభ రాజ్యాల ప్రతిపాదనల ప్రాతిపదికపై న్యూఢిల్లీతో సత్వరసరి సంప్రతింపులు జరపవలసిందని సింహళం చేసిన అభ్యర్థనకు ప్రత్యామ్నాయంగా చైనా ప్రధాని చౌ ఎన్ లై ఒక రాజీ ప్రతిపాదనను సింహళ ప్రధాని శ్రీమతి బండారనాయకేకు సూచించినట్లు "టైమ్స్ ఆఫ్ సిలోన్" పత్రిక నేడు ప్రకటించింది.

ప్రధానమంత్రుల చర్చల సందర్భంలోనే ఈ ప్రతిపాదన చెయ్యబడింది

ఈశాన్యప్రాంతంలో అక్రమాక్రమణకు గురైన ప్రాంతంమంచి ఉపసంహరణకు చైనా సిద్ధంగాలేదని, అయితే 1962 సెప్టెంబర్‌లో చైనాకు వున్నన్ని కొనసాగింపులను భారత్‌కూడా ఆప్రాంతంలో చేపట్టేందుకు దారితీసే ఏర్పాటును పరిశీలించేందుకు చైనా సమ్మతించగలదని చౌ చెప్పినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియవచ్చిందని "టైమ్స్ ఆఫ్ సిలోన్" తెలియచేసింది

పీకింగ్‌తో సంప్రతించిన మీదట చౌ పై రాజీప్రతిపాదన చేసినారట

సమస్య ప్రకటనలో ప్రస్తావనలేకపోయినప్పటికీ చైనావంటి ఇట్టి రాజీప్రతిపాదన సంభవమేనని రాజకీయవర్గాలు భావిస్తున్నవి

1957 లో అంతఘనంగా చౌకు ఈపరిష్కారంలో స్వాగతం లభించలేదు.

సాదిక్ ప్రభుత్వానికి సహకారం

శ్రీ శాస్త్రి విజ్ఞప్తి

జమ్మూ, మార్చి 1 : కాశ్మీర్‌లో పాదిక్ ఆధ్వర్యాన ఏర్పడిన ప్రభుత్వానికి అన్ని రాజకీయపక్షాలు సంపూర్ణ సహకారమివ్వాలని, కేంద్రంలో ఏశాఖాలేని మంత్రి శ్రీ లాల్‌బహదూర్ నిన్న సాయంత్రం జమ్మూ రేడియో కేంద్రంద్వారా ఒకసందేశం ఇచ్చారు.

ఢిల్లీకి వెళ్లబోయేముందు ఆయన సందేశం రికార్డుచేయబడింది.

రాష్ట్రంలో అభివృద్ధికృషి విషయంగానూ వెబ్బతినకుండా చూడవలసిన బాధ్యత ఇప్పుడు అందరిపైనా ఉందని, రాష్ట్రంలో ప్రజలు సమైక్యంగాఉంటూ దేశంమొత్తానికి చేయూత ఇవ్వవలసిన సమయంకూడా ఇదేనని శ్రీ లాల్ బహదూర్ హెచ్చరించారు.

"విద్వేషాన్ని, సంఘర్షణలను సృష్టించే టువంటి పన్నాగాలతో జాగరిపాద్దు శక్తులనుండి విచిత్రమైన వినాదాలు విన్పిస్తున్నవి. ఈ ప్రమాదాన్ని కృతనిశ్చయంతో ఎదుర్కోవాలనికూడా ఆయన ఉద్బోధించారు.

పత్రికాశాఖవారు సందర్భంలో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు ఏర్పాటుచేసిన కార్యాచరణ సంఘం, కాశ్మీర్‌లో పాదిక్ మంత్రివర్గం ఏర్పాటైనందుకు హర్షం ప్రకటించింది. ఇది సరైన చర్యగా అభివర్ణించింది.

కార్యాచరణ సంఘంలోని 11 మంది సభ్యులు—అధ్యక్షుడు మౌలానా మసూదీసహా రాష్ట్ర ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

రాష్ట్ర పరిపాలనను సిద్ధపరం చేయడమే తన ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని ప్రధాన మంత్రి పాదిక్ పి. టి. ఐ. విలేకరితో అన్నారు.

శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యర్యాన ఆంధ్రప్రదేశ్ నూతన మంత్రివర్గం ఫిబ్రవరి 29 మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేసింది. ముఖ్య మంత్రి బ్రహ్మానందరెడ్డిచే గవర్నర్ శ్రీ నగేశ్ ప్రమాణస్వీకారం చేయిస్తున్న దృశ్యం.

సైప్రస్‌లో శాంతిరక్షణకు అంతర్జాతీయ సైన్యం

భద్రతామండలిలో తీర్మాన ప్రతిపాదనకు ఐదు రాజ్యాలమధ్య ఏకీభావం

ఐక్యరాజ్యసమితి, మార్చి 1: సైప్రస్ సమస్యపై ఆదివారం రాత్రి లేదా సోమవారం ఉదయం ప్రతిపాదించదగిన తీర్మానం పాఠంపై, భద్రతామండలిలోని ఐదు రాజ్యాలమధ్య ఏకీభావం కుదిరింది. ఈఐదు శాశ్వత సభ్యత్వం లేని రాజ్యాలు.

సమితి అధ్యర్యాన సైప్రస్‌లో అంతర్జాతీయ సైన్యాన్ని నెలకొల్పాలని, సమితి ప్రధాన కార్యకర్త ఉథాంట్‌ను మధ్యవర్తిగా వియోగించాలని ఈ ఐదురాజ్యాల తీర్మానం కోరుతుంది.

ముందు ఈ తీర్మానం ముసాయిదాను బ్రెజిల్ ముఖ్యప్రతినిధి కార్లోస్ బెర్నార్డెస్ బ్రిటన్, సైప్రస్, గ్రీస్, టర్కీలకు అందచేసి ఆ తరువాత మండలి సభ్యులకు ఇస్తారు.

తీర్మానం ప్రతిపాదించ దలచిన ఐదు రాజ్యాలు ఇవి :

బొలీవియా, బ్రాజిల్, ఐవరీ కోస్ట్, మొరాక్కో, నార్వే.

ఏథెన్సులో విద్యార్థుల ప్రదర్శనలు

జాన్సన్ గడ్డిబొమ్మ దగ్ధం

సైప్రస్‌కు స్వయంనిర్ణయ ప్రతిపత్తిని కోరు గ్రీస్ రాజధాని ఏథెన్స్‌లో విద్యార్థులు ప్రదర్శనలు జరిపారు.

అమెరికన్ రాయబారి కార్యాలయంముందు అధ్యక్షుడు జాన్సన్ గడ్డిబొమ్మను తగులబెట్టారు.

ఏథెన్స్ విశ్వవిద్యాలయం ముందు 3 వేల మంది విద్యార్థులు సభజరిపి బ్రిటిష్, అమెరికన్ వ్యతిరేక నినాదాలు చేశారు.

ఆ తరువాత, ప్రధానమంత్రి కార్యాలయానికి, బ్రిటిష్ అమెరికన్ రాయబారి కార్యాలయాలకువెళ్లి ఫిబ్రవ్‌కు స్వయంనిర్ణయ ప్రతిపత్తిని కోరుతూ సభలో ఆమోదించిన తీరానాలు అందజేశారు.

అమెరికాకు గ్రీక్ ప్రధాని ఆక్షేపణ

భద్రతా మండలిలో సైప్రస్ సమస్యపై అమెరికా ప్రదర్శించిన వైఖరికి గ్రీక్ ప్రధాని అమెరికా రాయబారికి ఆక్షేపణ తెలిపారు

చైనా ఎప్పుడు యుద్ధానికి దిగదు

భారత్‌పై డబ్బు వృధా చేయవద్దని అమెరికాకు ఆయూబ్ హితవు

కరాచీ, ఫిబ్ర 29 : "చైనాతో భారత్ ఎప్పుడూ యుద్ధం చేయదు. చైనాతో యుద్ధానికి భారత్ రక్షణ శక్తిని పెంపొందించేందుకు డబ్బును వ్యర్థంగా ఖర్చు చేయవద్దు." అని పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్ అమెరికాకు తెలియజేసుకున్నారు.

వెలవెలా చేసే రేడియో ప్రసంగంలో నేటిరాత్రి అధ్యక్షుడు ఆయూబ్ ఇంకా యిలా అన్నారు:

"భారత ఉపఖండానికి చైనానుండి ప్రమాదం పేమిలేదు. ప్రమాద మున్నప్పటికి, భారత్ సైనికశక్తిని పెంపొందించుకోవటము, చైనా ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి తగిన మార్గము కాదు. ఎందుకంటే సైనికశక్తిని పెంపొందించుకోవడంవల్ల తీవ్ర ఆర్థికభారం భారత్‌పై పడుతున్నది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తత వుంటూనే వున్నది. ఈ రెండూ భారత్‌ను బలహీన పరుస్తున్నవి.

చైనాను ఎదుర్కొనేందుకు భారత సైనిక శక్తిని పెంపొందించదలచిన వారికి నేను మళ్లీ చెబుతున్నదిఇది:ఇతరచోట్లవలెనే వేయబడినట్లు గానే, భారత్‌చే కూడా వదలి వేయబడుతారు. ప్రస్తుత పరిస్థితి పూర్తిగా పుపయోగించుకున్న తరువాత భారత్ చైనాలో శాంతియుత పరిష్కారానికి తప్పక వచ్చి తీరుతుంది. భారత్ పై చైనాకు దురాలోచనలులేవు, శాంతియుత సంప్రతింపుల ద్వారా సరిహద్దు తగాదాను పరిష్కరించుకోవాలని కోరుతున్నది.

శ్రీ చౌ–ఎన్–లై, మార్షల్ చెన్–ఇలు పాకిస్తాన్‌ను సందర్శించడంవల్ల పరస్పరం, ఆ సక్తికరములైన అంతర్జాతీయ విషయాలపై చైనా అభిప్రాయాలను పాకిస్తాన్ తెలుసుకోవడానికి అవకాశము లభించింది.

కాశ్మీరుపై భారత–పాకిస్తాన్ వివాదాన్ని, స్వయం నిర్ణయాధికారం, ప్లెబిసైట్ (జనాక్యాయం) ప్రాతిపదికపై పరిష్కరించుకోవాలి. కాశ్మీర్ వివాదము భారత, పాకిస్తాన్‌లు రెంటిని బలహీన పరుస్తున్నది.

బడ్జెట్ అంచనాలపట్ల పారిశ్రామికుల హర్షం

పరోక్షపన్నులు తగ్గనందుకు

పార్లమెంటు సభ్యులు కొందరి విమర్శ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 29: అర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదించిన 64–65 బడ్జెట్ అంచనాలను చూచి పార్లమెంటు సభ్యులలో కొందరు ప్రశంసించారు; మరి కొందరు వెదవి విరిచారు.

ఈబడ్జెట్‌లో 'సోషలిస్టు ఆంశ' మాత్రం ఉన్నదీ అంచనాచేయడంలో కాంగ్రెస్ సభ్యులలో ఏకాభిప్రాయం కన్పించలేదు. కమ్యూనిస్టు సభ్యులు మాత్రం భువనేశ్వర్ (ఒరిస్సా) స్వామిక సోషలిజం, ఈ బడ్జెట్ అంశాలలో మృగ్యమని అన్నారు.

పారిశ్రామికులైన పార్లమెంటు సభ్యులు మాత్రం, కంపెనీల రంగానికి ఏకరకాల ప్రోత్సాహం కల్పించినందుకు, స్టాక్ మార్కెట్‌లో అనుకూల ప్రభావం కన్పిస్తుందని అన్నారు.

నిర్బంధపు పొదుపు వధకానికి వ్యక్తి చెప్పినందుకు సర్వే సర్వత్రా హర్షం ప్రకటించారు.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్, ఏపీ సేనాని భ్రమలు కల్పించడానికే తెలిసిగా తయారుచేసిన బడ్జెట్‌గా అభివర్ణించారు.

ఒక్కసభ్యులపై మినహా మామూలు జనం ఉపయోగించే నిత్యావసర వస్తువులపై సుంకాలు తగ్గించలేదన్నారు. ధరలు పెరగకుండా నిరోధించే మాటలు గాని, లేదా ఉన్న స్థాయిలోనాటిని అరికట్టగల ఆశాభావంగని ఈ బడ్జెట్‌లో కన్పించటంలేదని కూడా గోపాలన్ అన్నారు.

ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ హెచ్. వి. కామత్ ఇది కంగారుపుగా పుపేదులు ఉందన్నారు. ఏడు సంవత్సరాలు పడవలే లేనందున, ఇప్పుడు పారిశ్రామికులకు అనుకూలంగానూ, కొంత మధ్యస్థంగానూ ఉండట్లుగా శ్రీకృష్ణమాచారి బడ్జెట్ తయారు చేశారన్నారు.

ఎక్సైజ్‌కణనుంకాలు, నిత్యావసర వస్తువులపై పరోక్షపు పన్నులు ఇంకా తగ్గించిఉంటే బాగుండేదన్నారు.

శ్రీమొరార్జీ "ఇదిప్రయోజనాత్మకమైన బడ్జెట్; మొరార్జీ చేసినవని, తిరగతోడటమే దీని ప్రయోజనం" అని వ్యాఖ్యానించారు.

కంపెనీలకు ప్రోత్సాహం, వ్యక్తిగతపన్నుల వ్యవస్థను క్రమబద్ధంచేయడం ఈ బడ్జెట్‌లో కన్పిస్తున్నదని అన్నారు.

భారత వాణిజ్యపారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు బాబుభాయ్ చినాయ్, ఈ బడ్జెట్‌లో కృష్ణమాచారి వ్యక్తిత్వం ముద్ర కన్పిస్తోందని అన్నారు.

పన్నుల ప్రతిపాదనలు బహుమారుకాలుగా ఉండటమేగాక పంక్తిస్థంగాకూడా ఉన్నాయి. వాటిని శ్రద్ధగా పరిశీలించాలి. అయినా షేర్ మార్కెట్ అనుకూలంగా ప్రవర్తిస్తుందనే నా నమ్మకం. ప్రైవేటు పొదుపును ఇంకా ప్రోత్సహించిఉంటే బాగుండేది మరణశీంకాల సవరణ కొంత తీవ్రంగాఉంది పెట్టుబడులకు ఉపయోగపడే దీర్ఘకాలిక పొదుపుకు దీనివల్ల దెబ్బతగులవచ్చు" అని హెచ్చరించారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎ. పి. జైన్, ఈ బడ్జెట్ మూలంగా జీవనవ్యయం పెరుగుతుందనుకోరాదని అన్నారు.

కొన్ని నందేవో ఇవ్వనప్పటికీ బొంబాయి పారిశ్రామికులు మొత్తంమీద ఈ బడ్జెట్ బాగుందని ప్రశంసించారు.

ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త జాతీయ ఆర్థిక వ్యవస్థకు అత్యవసరమైన కీలక పరిశ్రమల అభివృద్ధికి ఈ బడ్జెట్ తోడ్పడుతుందని అన్నారు. అధిక లాభాలవన్నును రద్దుచేయడం బాగుందని మమర్శంగా పనిచేసే సంస్థలకు లాభిస్తుందని అన్నారు.

"నిర్బంధపు పొదుపు ఎత్తివేయడం బాగానే ఉంది. కాని ధరలు పెరుగుతున్న ఈ రోజులలో అనేకవస్తువులపై పరోక్షపుపన్నులు మామూలుజనంపై దెబ్బతీస్తాయని ఆయన వ్యాఖ్యానించారు.

మరొక పారిశ్రామికవేత్త వ్యయంపై పన్నును పునఃప్రవేశపెట్టడం భువనేశ్వర్ కాంగ్రెస్ ఉద్దేశ్యాన్ని నెరవేర్చడానికన్నట్లు ఉందని అన్నారు.

మైసూరు వాణిజ్యమండలి అధ్యక్షుడు కేంద్రబడ్జెట్‌లో అనేక మంచిభాగాలున్నవని, మధ్యరకం ఆదాయంగలవర్గంపై ప్రత్యక్ష పన్నులు తగ్గించి, నిర్బంధపొదుపు ఎత్తివేసి చాలా సదుపాయం కల్పించారని హర్షం వెల్లడించారు.

కంపెనీలపై అధికలాభాలపన్నుల ఎత్తివేసి, లాభాలపై సర్‌టాక్స్‌ను న్యాయమైన పద్ధతిలో విధిస్తున్నందుకుకూడా సంతోషం వ్యక్తంచేశారు,

ఆదాయపుపన్ను విషయంలో 'రహస్య' గోవన నిబంధనను రద్దుచేసినందువల్ల ప్రభుత్వానికి పెద్దగా ఒరిగేదేమీ ఉండకపోగా వ్యాపారస్థులపైనా, పారిశ్రామికులపైనా దాని దుష్ప్రభావం చాలా ఉంటుందని విమర్శించారు.

ఇదప్‌నూర్ గృహదహనం కేసు

గ్రామ పంచాయతీ అధ్యక్షుని అరెస్టు

రాయచూర్, మార్చి 1: ఇదప్‌నూర్ గ్రామంలో ఫిబ్రవరి 17 న జరిగిన గృహదహనం సందర్భంగా, ఆ గ్రామవాసి శంకరగౌడ అనేవ్యక్తివి, మరోకరిని పోలీసులు విన్న ఇక్కడ అరెస్టుచేశారు.

శంకరగౌడ కోసం పోలీసులు వెతుకుతూ వుండినారు. గృహ దహనంలో, ఇదప్‌నూర్ పోలీసు పటేల్‌తో సహా 20 మంది కాలిపోయారు. ఈ గృహదహనం కేసు సందర్భంగా యింతవరకు 50 మందిని పోలీసులు అరెస్టుచేశారు శంకర గౌడ ఇదప్‌నూర్ మాజీ పటేల్, గ్రామపంచాయతీ సర్పంచ్.

భారత్‌కు 375 వేల బేళ్ల అమెరికా ప్రత్తి

—ఉభయదేశాలమధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 1 :

భారత్‌కు 3,75,000 (భారతీయ) బేళ్ళ మెట్ట ప్రత్తిని అమెరికా సప్లయిచేసేందుకు ఉభయదేశాలు ఒప్పందం కుదుర్చుకున్నవి.

పి. ఎల్. 480 క్రింద కుదుర్చుకోబడిన ఈ ఒప్పందం ప్రకారం 22.3 కోట్ల ఎబువేసే ప్రతిపత్తిని జూన్ 30 నాటికి ఓడకెత్తి పంపవలసి వున్నది. భారతీయ మిల్లులకు ముడిప్రత్తి అవసరాన్ని తీర్చడంలోను, ప్రత్తిధరను పెంచడంలోను, ముడిప్రత్తి నూలువస్త్రాలు వగైరాల ధరలను స్థిరీకరించడంలోను తోడ్పడేందుకు అమెరికా ప్రత్తిని సప్లై చేస్తున్నది.

దీనితో పి. యల్. 480 క్రింద భారత్‌కు 24856 మిలియన్ డాలర్ల (1183.6 కోట్ల రూపాయల) విలువజేసే సరకులకు అమెరికా సప్లై చేసింది. వీటి ధరను భారత ప్రభుత్వము రూపాయలలో చెల్లిస్తుంది.

హైదరాబాద్ లో బెలూను ప్రయోగాలు

మార్చి 15 నుండి ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 29: వాతావరణ పరిశోధనకు సంబంధించి భారత–అమెరికా సమిష్టి కార్యక్రమంక్రింద మార్చి 15 నుండి ఏప్రిల్ ఆఖరువరకు జేగంపేట విమానాశ్రయంనుండి 30 లేక 40 బెలూన్‌లను వదలనున్నారు. ఈ కార్యక్రమం అణుశక్తివిభాగము ఆధ్వర్యాన జరుగుతుంది.

తాత్రాప్రతిపదిక పరిశోధనాసంస్థ తాటూకు బృందము, జియోఫిజిక్సుశాఖ (బోస్టన్) వారి కంట్రాక్టర్లు జనరల్ మిల్స్ కార్పొరేషన్ (మిన్నియాపాలిస్) ప్రత్యక్షముగా పాల్గొంటారు. భారత వాతావరణ పరిశీలనశాఖ, కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

80 అడుగులనుండి 240 అడుగుల వ్యాసముగల బెలూన్‌లను శాస్త్రీయ పరికరాలతో 70 వేలనుంచి 1,30,000 అడుగుల ఎత్తువరకు వదులుతారు. పరికరాలను ఆ ఎత్తులో కొద్ది గంటలనుండి 36 గంటల వరకు పరికరాలను పుంచుతారు. తరువాత వానిని పారాచూట్‌లో భూమిపీదకు దింపుతారు.

ఇదివరలోకూడా ఇట్లాంటి ప్రయోగాలు ఇక్కడ జరిగాయి.

కుక్కకు మనిషికాటు

కంపాలా, ఉగండా, మార్చి 1 : మనిషి కుక్కను కరచిన సంఘటన నిన్న ఇక్కడ జరిగింది.

పోలీసులు హెచ్చరిక చేసినా ఆగని ఒక మనిషిపైకి పోలీసులు "పిన్స్" అనే కుక్కను ఉసిగొల్పారు.

ఆతడు ఆ శునకముతో పెనుగులాడి తుదకు దాని చెవిని కొరికాడు.

కుక్క కయితే పెద్ద గాయం తగులలేదు కాని మనిషి పట్టుబడి బండిశాలలో వున్నాడు.

నరసారావుపేట, ఫిబ్రవరి 28: మెహర్ బాబా 70వ జన్మ దినోత్సవం సందర్భంగా స్థానిక మెహర్‌బాబా మండలివారు ఏర్పాటుకు అన్నదానం చేశారు. ఈనెల 25 నుండి భజనలు ఉన్యాసనాది కార్యక్రమాలు జరుగుతున్నవి. (స్వ. వి.)

పాకిస్తాన్‌కు అమెరికా జలాంతర్గామి

వాషింగ్టన్, మార్చి 1: పాకిస్తాన్‌కు ఎరువుగా ఒక జలాంతర్గామిని అమెరికా జూన్ మాసంలో అందజేస్తుందని అభిజ్ఞవర్గాలవారు ఇక్కడ చెప్పారు.

ఈ జలాంతర్గామి సముద్రతీర ప్రాంతంలో వుండే చిన్న తరహాదని, జలాంతర్గామి విధ్వంసక పోరాటానికి, శిక్షణకు యిది ఉపయోగించబడుతుందనీ, దీనిపై పాకిస్తాన్ నావికులు శిక్షణ పొందుతున్నారనీ తెలుస్తున్నది.

ఈ జలాంతర్గామికి తేలికరకం ఆయుధాలు అమర్చబడినవనీ, శత్రు ఓడలపై దెబ్బ తీయడానికి తగినదికాదనీ, ఏ సమయంలోనైనా దీనిని వెనక్కు రప్పించే హక్కు అమెరికా ప్రభుత్వానికి వుంటుందనీ అభిజ్ఞవర్గాలవారు చెప్పారు. ఇలా ఎరువుగా ఈ జలాంతర్గామిని పాకిస్తాన్‌కు యివ్వడాన్ని 1963 ఆఖరులో అమెరికా కాంగ్రెసు ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్‌లో పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన

నియోజక నిర్ణయసంఘం ప్రతిపాదనలు ఆక్షేపణలకు మార్చి 31 వరకు గడువు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, మార్చి 1:

లోక్‌సభలోను, రాష్ట్ర శాసనసభకు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన స్థానాల పంపిణీగురించిన ప్రతిపాదనలను నియోజకవర్గ నిర్ణయ సంఘంవారు ప్రకటించారు. ఈ ప్రతిపాదనలు మార్చి 31 న లేదా ఆ దరిమిలా పరిశీలించబడుతాయనీ, ఆక్షేపణలను సూచనలను ఆలోగా నెం 1 ఔరంగజేబ్ రోడ్డు న్యూఢిల్లీలో నియోజకవర్గ నిర్ణయసంఘానికి పంపుకోవచ్చని తెలియజేస్తున్నారు.

రాష్ట్రంనుండి పార్లమెంటులో స్థానాలను 43 నుంచి 41 కి, శాసనసభ స్థానాలను 300 నుంచి 287 కు తగ్గించారు.

పార్లమెంటరీ నియోజకవర్గాలు

1. శ్రీకాకుళము: ఇచ్ఛాపురం, సోంపేట, టెక్కలి, హరిశ్చంద్రపురం, పరవన్నపేట, నగరికటకం, శ్రీకాకుళము.

2. పార్వతీపురం (కొం. జా): పాతపట్నం, కొత్తూరు, బాగూరు, పార్వతీపురం, సాలూరు, ఉనుకూరు: పాలకొండ.

3. బొబ్బిలి: బొబ్బిలి, పెదమానపురం, యట్టర్ల, పొందూరు, చీపురుపల్లి, గజపతినగరం, భోగాపురం.

4. విశాఖపట్నం: విజయనగరం, భీమునిపట్నం, విశాఖపట్నం I, విశాఖపట్నం II, కొత్తవలస, శృంగవరపుకోట, పరవాడ

5. భద్రాచలం (కొం. జా) పాడేరు, చింతపల్లి, యల్లవరం, పోలవరం, భద్రాచలం, బూర్జుంపాడు, యల్లందు.

6. అనకాపల్లి: మాడుగుల, గొంప, చోడవరం: అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట, నర్సీపట్నం.

7. కాకినాడ: జగ్గంపేట, పెద్దాపురం, ప్రత్తిపాడు, తుని, పిఠాపురం, సంపర, కాకినాడ.

(8) రాజమండ్రి : బూరుగుపూడి, రాజమండ్రి, కడియం, అనపర్తి, రామచంద్రాపురం, పామర్రు, కొవ్వూరు.

(9) అమలాపురం: (షె జా) తాళ్లరేవు, పెద్దాపురం, ఆల్లవరం, అమలాపురం, కొత్తపేట, నగరం, రాజోలు.

(10) నరసాపురం: నరసాపురం, పాలకొల్లు, ఆచంట, భీమవరం, ఉండి, పెనుగొండ, తణుకు.

(11) ఏలూరు : అత్తిలి, తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, గోపాలపురం, చింతలపూడి.

(12) గుడివాడ: కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, గుడివాడ, ముదివేపల్లి, కైకలూరు, మల్లేశ్వరం.

(13) విజయవాడ: జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ తూర్పు, విజయవాడ పడమర, మైలవరం, తిరువూరు మాజీపీడు.

(14) మచిలీపట్నం : బందరు, నిడుమోలు, అవనిగడ్డ, కూచినపూడి, రేపల్లె, వేమూరు, దుగ్గిరాల.

(15) ఒంగోలు : పామ్పూరు, బాపట్ల, చీరాల, పరుచూరు, ఒంగోలు, సంతమాగులపాడు, అద్దంకి.

(16) గుంటూరు: తెనాలి, గుంటూరు I, గుంటూరు II, మంగళగిరి, తాడికొండ, సత్తెనపల్లి, పెద్దకూరపాడు.

(17) నరసరావుపేట చిలకలూరిపేట, నరసారావుపేట ప్రత్తిపాడు, గురజాల, మాచర్ల, వినుకొండ, యర్రగొండపాలెం.

(18) కావలి: దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరు, కొండపి, కావలి

(19) నెల్లూరు (షె.జా) అల్లూరు, కోవూరు, ఆత్మకూరు, రాపూరు, నెల్లూరు, సర్వేపల్లి, గూడూరు.

(20) తిరుపతి (షె.జా) –సుళ్లూరుపేట, వెంకటగిరి, కాళహస్తి, సత్యవేడు, నగరి, పుత్తూరు, తిరుపతి.

(21) చిత్తూరు: చేపంజేరి, చిత్తూరు, తవనంపల్లి, కుప్పం, పలమనేరు, పుంగనూరు, మదనపల్లి.

22) రాజంపేట: తంబళ్ళపల్లి, వాయల్పాడు, పీలేరు, కోడూరు, రాజంపేట, రాయచోటి, లక్కిరెడ్డిపల్లి.

(23) కడప: కడప, బద్వేల్, మైదుకూరు, పొద్దుటూరు, జమ్మలమడుగు, కమలాపురం, పులివెందల.

(24) హిందూపురం : కదిరి, నల్లమడ, గోరంట్ల, హిందూపూర్, మడకశిర, పెనుకొండ, ధర్మవరం.

(25) అనంతపురం : కల్యాణదుర్గం, రాయదుర్గ, ఉరవకొండ, గుత్తి, శింగనమల, అనంతపురం; తాడిపత్రి.

(26) కర్నూలు: ఆలూరు, ఆదోని, కోసిగి, కోడుమూరు, కర్నూలు, పత్తికొండ, దోన్.

(27) నంద్యాల: కోయిలకుంట్ల, ఆళ్లగడ్డ, పాణ్యం. నందికొట్కూరు, నంద్యాల గిద్దలూరు, మార్కాపూర్.

(28) గద్వాల (షె. జా.) అచ్చంపేట, నగరకర్నూలు, కల్వకుర్తి, షాద్‌నగర్, ఆలంపూర్, కొల్లాపూర్, గద్వాల.

(29) మహబూబ్‌నగర్: జడ్చర్ల, మహబూబ్‌నగర్ వనపర్తి, ఆత్మకూర్, మక్తల్, కొడంగల్, తాండూరు.

(30) హైదరాబాద్ : వికారాబాద్, పరిగి, చేవెళ్ల, సేతారాంబాగ్, మలక్‌పేట, యాకుత్పురా, చార్మినారు.

31) సికింద్రాబాద్ — ముషీరాబాద్ గగన్‌మహల్, మహారాజ్‌గంజ్, ఖయిరతాబాద్, ఆనఫ్‌నగర్, సికింద్రాబాద్ సికింద్రాబాద్ కంటోన్‌మెంటు.

(5-వ పేజీ చూడుడు)

* వర్గ ప్రకటనలు *

కృతజ్ఞత

మా [illegible] డ్రిగారైన శ్రీ కొమాండూరి శీతారామాంజనేయులుగారి అకాల, విషాదకరమైన మరణమునకు వారిని చూస్తున్న యావన్మంది [illegible] సమయమునందు ధైర్యము కొఱవుపుచ్చి తమ హృదయపూర్వకమైన సానుభూతి వారికు తెలియపర్చిన మా శ్రేయోభిలాషులకు, మిత్రులకు నా కృతజ్ఞతలు తెలుపుకొనుచున్నాను. ప్రత్యేకంగా కృతజ్ఞత తెలుపవలసినందులకు మిక్కిలి విచారిస్తున్నాను.

శ. స్వామినాథన్
శ. సేతురామన్
శ. రంగస్వామి
మదురై, మార్చి 1, పగిగోపాల్

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

అనకాపల్లి రైల్వేస్టేషన్ రైల్-హెడ్ (సర్వింగ్ స్టేషన్)గా పోడవరం బాట్ ఏజెన్సీ పనులు చేయుటకు నిర్ణయించిన ఫారము లన్నీ పూర్తి చేసిన సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

బాట్ ఏజెన్సీ గూడ్సు షెడ్డు మరియు పార్శిల్స్ ట్రాఫిక్‌కు ఉద్యోగపడును. లోపల బయట కూడా ఉపయోగించుకోవచ్చును. రైల్వేవారు అప్పుడప్పుడు మార్పులు చేయుదురు.

టెండరు ఫారములు (మార్చుకొనరాదు) జనరల్ మేనేజరు, దు. 10/- అదనపు డివిజనులు సేమాన్యేటు దక్షిణరైల్వే, విజయవాడ వారికి వ్యయంగా గాని లేక మనీఆర్డరు ద్వారాగాని వెల్లించి పొందిన రసీదు డివిజనల్ మేనేజరు టెండరు (కమర్షియల్ బ్రాంచి) దక్షిణ రైల్వే విజయవాడ వారి ఆఫీసులో దాఖలు పరచవలసియున్నది.

టెండరు ఫారములు జారీ చేయుటకు కడపటి రోజు	10-3-64 మ. 3 గం. లకు
టెండర్లు స్వీకరించుట కడపటి రోజు	21-3-64 మ. 3 గం. లకు
టెండర్లు తెరువబడుట కడపటి రోజు	25-3-64 మ. 3 గం.
టెండర్లు తెరువబడుకాలము మరియు దినము	26-3-64 మ. 3 గం.

టెండరు ఫారముల ద్వారా యితర వివరములు తెలుసుకొనవచ్చును

విజయవాడ 26-2-64 (అర్డరుతో) డివిజనల్ మేనేజరు టెండరులు

వేలము, టెండరు నోటీసు

వెంకటగిరి పంచాయతీ

నెల్లూరు జిల్లా, వెంకటగిరి పంచాయతీలోని బారాగయాల మార్కెట్టు, మత్స్య, మాంసము మార్కెట్టు, జంతువధశాల, బస్టాండులందు 1964-65 సం॥లో రుసుములు వసూలు చేయు హక్కును 9-3-64 తేది సోమవారం మధ్యాహ్నము 3 గంటలకుండే పంచాయతీ కార్యాలయములో బహిరంగముగా వేలము చేయబడును.

పంచాయతీకు తగు క్రిందివానికి 1964-65 సం॥ రుసు వసూలు చేయుటకు తే 9-3-64 మధ్యాహ్నం 3 గంటలవరకు సీలువేసిన టెండర్లను అంగీకరించబడును. సదరు టెండర్లు ఆదివారము మ॥ 2-30 గంటలకు తెరువబడును.

1. స్టేషనరీ సామానులు	20/-
2. వెదురు గంపలు, [illegible]	10/-
3. కిరసనాయిలు	10/-
4. పంచాయతీ కొన్ని అమ్ము వేయు సామానులు	10/-
5. [illegible] మ్యూబులు, ఇనుప తట్టలు	10/-
6. బ్లీచింగు సామానులు	10/-
7. [illegible] తుపాయిలు బండ్లు	10/-
8. పశువులు చెత్త తొట్లు	10/-
9. ప్రజారోగ్య సిబ్బందికి దుస్తుల మన్నయి	25/-

గమనిక: వివరములు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వెంకటగిరిపంచాయతీ ఆఫీసు, 27-2-64. (సం) శ. సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, మార్చి 3

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తి రంజని: 6-55 సూక్తిముక్తావళి: 7-15 ఈ మావుపాట 7-20 సంగీత శిక్షణ (హిందీ) 7-30 సుగం సంగీత్ 7-45 రాగమంజరి 8-15 విజయవాడ వరకు.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలకు 12-10 ఉన్నత పాఠశాలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వనితావాణి 1-30 వాద్యగోష్ఠి 1-40 హిం. వా. 2-00 లి వరకు 2-10 ఉ. వా. 2-20 లి వరకు.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 సుగం సంగీత్ 6-30 నగరవాణి 7-15 కన్నడ శ్రోతలకు 7-30 లి వరకు 7-45 రేడియో వార్తావాహిని 8-00 మీకు కోరిన పాటలు 8-30 ఎన్. భానుమతి 8-50 ఈరోజు పార్లమెంటు 8-55 ఆం. ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 విశ్వవిద్యాలయాలకు (ఆంగ్లం) 10-00 బాయిలాల్ బరోత్ వేణువు 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విస్తరకము లు

తెలుగు హిందీ స్టేయింగ్లీషు; ఇతరుల సహాయం లేనే నిండి భక్తువను, వ్రాయను, మాట్లాడను, అతిశయంగాం నేర్చుకొనవచ్చు. వెల రూ. 4-50. పోస్టు ఖర్చులు 0-85. జగన్నాథ్ & కో. పి.బి.1859, మద్రాసు-1.

అమ్మకము

కర్నూలు జిల్లా, నంద్యాల గ్రామములో సుమారు 21 ఎకరములు – వాటిలో 2 ఎకరములు చిన్న మగాణి పొలములో ఆరటి, పసుపు, మిరప, [illegible] పండుచున్నవి. పొలము – ఎలక్ట్రిక్ బావు 10 HP మోటారు, 4" పంపుతోనూ 2 [illegible] గల కొట్టము మోటారు [illegible] నూతి అమ్మబడును. మధ్యవర్తులు కారాదు. కాఫీ & ప్యాన్సీ స్టోర్సు, నంద్యాల (కర్నూలు జిల్లా) వారితో సంప్రదించవలయును.

మద్రాస్ స్మాల్ కాజెస్ కోర్టు

ఎస్. సి. నం॥ 6805 ఆఫ్ 1963

వాది: రేపూరి జ్వాలా రామయ్య, ప్రతివాదులు: కోట వెంకట్రావు సన్స్, కోట [illegible]

వాదికి చెందిన [illegible] పైమ్ము రూ. 176-5[illegible] అమ్మకపు [illegible] మటుకు దావాకైన దావా [illegible] ఎదుట పరిష్కరింపబడుటకు [illegible]-3-64 న తేదీ ఉ॥ 11 గంటలకు వాయిదా వేయబడినది.

సి. పిచ్చయ్య, వాది తరఫు వకీలు.

నోటీసు

పిఠాపురం మునిసిపాలిటీ

1964-65 సం॥ రమునకు స్టేషనరీ, శైటింగు సామానులు, వర్షపు స్కూలు ఆట వస్తువులు, ఆయిలు వగైరా మరియు ప్రింటింగు, శైటింగు వస్తువులకు అందు వేసిన టెండరు [illegible] దగువ టెండరు వేసిన వారిచే 16-3-1964 న తేదీ సా॥ 4 గంటల లోగా చేరులాగున [illegible] రుపబడునవ్వని. అదేరోజున సదరు వేసిన టెండర్లు పొడజేసిన టెండరు దార్లు సమక్షమున 4-30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూలు ప్రతి ఒక్కటి రు 1-- రుసుముతో మునిసిపల్ ఆఫీసునందు కొనవచ్చును. తరవాతు ఇతర వివరములు ఆఫీసు పనివేయు వేళలయందు తెలిసికొనవచ్చును.

(సం) శ. ఆర్. రామమోహనరావు, పిఠాపురం, 26-2-64. మునిసిపల్ కమిషనర్,

హైదరాబాద్ (బి)

(262.1 మీటర్లు)

కడప

విశాఖపట్నం

(322.6 మీటర్లు)

సా॥ 6-00 నుండి రా॥ 9-20 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ వరకు 7-45 ప్రసార సమాప్తి

(49.02 మీటర్లు)

8-00 ఎ వరకు 9-00 ప్రసార సమాప్తి

(42.02 మీటర్లు)

మ॥ 11-40 ఎ వరకు 12-10 వేణువు 12-30 ఎ వరకు 2-00 వాతావరణ సూచన.

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ వరకు 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య సంధిని 7-45 ఎ వరకు 9-15 లగ్న సంగీతం 9-25 విరామ సంగీతం 9-30 ఎ వరకు 10-00 వేణువు 10-30 ఎ వరకు 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 సు॥ భోదయం 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం 7-30 బజిగులాం అలీఖాన్ 8-15 ప్రాంజలి 8-30 సంగీత కచేరీలనుండి కొన్ని ముక్కలు.

మ॥ 11-30 రాష్ట్రీయం 11-40 ఉన్నత పాఠశాలకు 12-10 వార్తలు-వ్యాఖ్యలు 12-20 వాద్య సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 వాతావరణ సూచన,

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 నేటి చరిత్రం 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్య సంధిని 7-45 రేడియోవార్తా వాహిని 8-00 భూపకము 8-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-45 పిల్లల సంగీతం 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-25 లలిత సంగీతం 9-30 విశ్వవిద్యాలయాలకు 10-00 సంగీత కచేరీలనుండి కొన్నిముక్కలు 10-35 వాతావరణసూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడల్‌గల్ 7-00 ఆరుద్రాక్కు 7-05 వాద్యగోష్ఠి 7-10 వాతావరణ సూచన (తమిళం) 7-15 త. వా. 7-30 ఇళైవల్లం 7-45 వార్తావాహిని (తమిళం) 7-55 విరామసంగీతం 8-00 మధురగీతం 8-15 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలకు (తమిళం) 1-00 మాదల్ విన్సి 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 వాతావరణసూచన 2-00 త. వా. 2-10 ఉన్నత పాఠశాలకు.

సా॥ 5-30 జి. ఎస్. పంచనదన్ 6-05 ప్రాంతీయ శెయిదిగల్ 6-15 శెయిదికురిప్పుగల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 తిరుడ్పిపరై 8-55 విరామసంగీతం 9-00 సంగీతమాల 9-15 దేశభక్తి పాటలు (హిందీ) 9-30 కథానిక (తమిళం) 9-45 సాహిత్య సంచికా కార్యక్రమం (తమిళం) 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి జనగణమన

మద్రాసు (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వరకు 7-15 సంగీత మంజరి 7-30 ఎ వరకు.

(211.3, 41.90 మీ.)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ఎ వరకు 1-00 కదంబం 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 ఎ వరకు.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ని వరకు 6-20 వాతావరణ సూచన 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6-35 జి. ఎస్. పంచనదన్ 7-15 వీణ వేణువు 7-30 ప్రసంగం (తమిళం) 7-45 మద్రాస్ ఎ వరకు 8-50 [illegible] రోజు పార్లమెంటులో 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఆంగ్ల కార్యక్రమం 9-30 ఆంగ్ల ప్రసంగం 9-40 సంగీతామృతం 10-35 ప్రసార సమాప్తి జనగణమన.

క్రీడారంగం:

శ్రీలంకపై భారత్‌కు 2-0 మ్యాచీల ఆధిక్యత

డేవిస్‌కప్ పోటీ: బ్రహ్మానందరెడ్డి ఆనందం

హైదరాబాద్, ఫిబ్రవరి 29: ఒకప్పుడు టెన్నిస్, హాకీలలో మేటి ఆటగాడు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేను రాష్ట్రముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారంచేసిన అనంతరం మొదటి చర్యగా ఇక్కడ ఫతేమైదానంలో జరుగుతున్న డేవిస్‌కప్ టెన్నిస్ తూర్పుమండలం పోటీకి హాజరై తమ క్రీడాభిమానాన్ని వ్యక్తంచేశారు. మొదటిరోజు పోటీలో రెండు సింగిల్స్‌ను భారత్ గెలుచుకొని సింహళంపై ఆధిక్యత సంపాదించింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి మంచిక్రీడాభిమాని. ఇదివరకు ఆంధ్ర క్రీడామండలి అధ్యక్షుడుగా పనిచేసి దాదాపు స్టేడియమ్ నిర్మాణంలో ఎంతో అవస్థని మాపి తోడ్పడ్డారు. రాష్ట్రీలాన్ టెన్నిస్ సంఘమునకు అధ్యక్షులుగాకూడా వున్నారు.

మొదటి సింగిల్స్ మ్యాచిలో జయదీప్ ముఖర్జీ (భారత్), ఎల్. ఫెర్నాండో మ (సింహళం) 6-2, 6-2, 6-2 గేములతో ఓడించారు. తర్వాతి మ్యాచిలో ప్రేమ్‌జిత్ లాల్, టి. సింటోపై 6-1, 6-3, 6-3 గేములతో గెలుపొందారు. పోటీలమునాటి ముఖ్యమంత్రి అవందించారు.

టిమనోవ్‌పై సర్వెయూర్ గెలుపు

రంగారావుతో అవర్‌బెక్ మ్యాచి "డ్రా"

బొంబాయి, ఫిబ్రవరి 29: చతురంగ క్రీడలో పాపులర్ గ్రాండ్‌మాస్టర్లు మార్క్ టిమనోవ్, యూరిఅవర్ బెక్‌లు వేడిక్కడ ఒకే పాటి 28 మందితో పోటీపడారు.

టిమనోవ్ 27 మ్యాచీలలో గెలుపొందారు. డాక్టర్ పి. బి. సర్వెయూర్‌తో మ్యాచిలో ఓడిపోయారు.

అవర్‌బెక్ 25 మ్యాచిలలో గెలుపొందారు. డి. వి. రంగారావు, ప్రధాన్, ఎన్. శ్రీనివాసులతో ఆడిన గేములు "డ్రా" అయినవి.

బెంగాల్, యు. పి. ఫుట్‌బాల్ పోటీ "డా"

మద్రాసు, మార్చి 1: నిన్న పాయంకాల మిక్కడ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బెంగాల్‌తో ఉత్తరప్రదేశ్ సమవుజ్జీ కాగలిగింది.

ఎటూ గోలుకాలేదు.

ఉత్తరప్రదేశ్ ప్రజ్ఞను పరీక్షించ ప్రేక్షకులు కొనియాడారు.

జాతీయ హాకీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ మొదటిరౌండ్ పోటీలో మహారాష్ట్ర గుజరాత్‌పై ఒకటిగోలుతో గెలుపొందింది.

రెండవ రౌండ్‌లో మహారాష్ట్ర మైసూర్‌తో పోటీ తెయ్యవలసివున్నది.

సత్యనారాయణ గెలుపు: సుబ్బయ్యకు తృతీయస్థానం

సీనియర్‌లకు జరిగిన పైలట్టు ఫలితాలు: బాడ్మింటన్: (1) హైదరాబాద్ యువకుడు టీనేజ్ పటిని శ్రీ బి. వి. సత్యనారాయణ-6.98 మీటర్లు (2) పంజాబ్ (3) బెంగాల్.

400 మీ. హర్డిల్స్: (1) అమ్యుల్‌పాల్ (పంజాబ్)-53.4 సెకండులు (2) బీర్ (బెంగాల్) (3) సుబ్బయ్య (ఆంధ్ర).

10 వేల మీటర్ల పరుగు: తర్లోక్‌సింగ్ (పంజాబ్) 31 నిమిషాల 18.4 సెకండులు (2) రాజస్థాన్ (3) గోవిందరాజ్ (మద్రాసు).

50 కిలోమీటర్ల నడక: (1) బల్బీర్ సింగ్ (పంజాబ్) 4 గం. 54 ని. 16 సె. (2), (3) బెంగాల్.

ఐదింటిలో జాతీయ ప్రమాణాలు

ఎథెటిక్ పోటీల ఫలితాలు

కలకత్తా, ఫిబ్రవరి 29: నేడిక్కడ జాతీయ క్రీడోత్సవంలో సీనియర్‌ల పోటీలలో నలుగురు జాతీయ ప్రమాణాలు వెలశాల్సారు. అవి, కొన్ని ముఖ్యమైన పైలట్టు ఫలితాలు దిగువ తెల్పబడినవి.

కొత్త జాతీయ ప్రమాణాలు:

సీనియర్లు: 800 మీ. పరుగు: (1) రయాల్ సింగ్ (పంజాబ్) ఒక నిమిషం 50.2 సెకండులు. పూర్వపు ప్రమాణం ఒక నిమిషం 50.6 సెకండులు (2) యు. పి. (3) మహారాష్ట్ర.

జూనియర్‌లు: బాలురు-400 మీ. పరుగు: నోయెల్ టర్కీ 51.1 సెకండులు.

హామర్ త్రో: (పటిల్ కుర్ (పంజాబ్) 53.76 సెకండు: లు.

బాలికలు: 200 మీ. పరుగు-జి. పెక్ పిల్ (ఢిల్లీ).

4×100 మీటర్ల రిలే (1) పశ్చిమ బెంగాల్.

ఆంధ్రకు ద్వితీయస్థానం

హామర్ త్రో: (1) ఆజీర్ సింగ్ (పంజాబ్) 51.8 మీ. (2) రతన్‌చంద్ (ఆంధ్ర), (3) విక్రమ్‌సింగ్ (యు.పి).

డిస్కస్: (1) హోర్నెక్‌సింగ్ (పంజాబ్) (2) రాజస్థాన్ (3) పంజాబ్.

3000 మీ. స్టీపుల్‌ఛేజ్: (1) పంజాబ్ (2) యు.పి (3) ఢిల్లీ.

రవీమనీ సర్క్యులేషన్స్ వ్యవహారం

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

('ఆంధ్రపత్రిక' విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 29: రవి మనీ సర్క్యులేషన్సు వ్యవహారాలపై ఒక కేసు పెట్టబడిందని ముఖ్యమంత్రి సంజీవరెడ్డి నేడు శాసనసభలో శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు సమాధానంగా చెప్పారు.

ఆ సంస్థవారు రూ. 7—16లు కడితే అందులో ఒక రూపాయి రక్షణ నిధికిపోను ప్రతివంలంగా రూ. 8021 లు వస్తాయని ప్రజలను పూరించుతున్నారనీ, అనుమానాస్పదంగావున్న ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం గమనించిందా అనీ శ్రీ గోపాలకృష్ణయ్య అడిగారు.

ప్రభుత్వం దీనిని గమనించిందంటూ శ్రీ సంజీవరెడ్డి ఇంకా ఇట్లా చెప్పారు: పోలీసు వారి దరఖాస్తు పై ఒక మేజిస్ట్రేటు ఆ సంస్థకు వచ్చేమని అర్డర్లను వారికి బట్వాడా చేయరాదని తాపలాశాను ఆదేశించారు. కాని హైకోర్టువారు ఆ ఆదేశాన్ని తిరగదోడారు.

గుంటూరుజిల్లాలో ఒక సంస్థ ఇట్లాగే చేయటం, చాలా కుటుంబాలు వచ్చిపడటం కావటం జరగగా పోలీసులు ఆ సంస్థ నిర్వాహకులపై కేసు పెట్టారనీ, వారికి శిక్ష కూడా పడిందనీ, ఇప్పుడు ఈ సంస్థ విషయంలో కూడా అవసరమైతే ప్రత్యేక శాసనంద్వారా అయినా సరే, వర్తమానమో వాలి శ్రీ గోపాల కృష్ణయ్య అన్నారు.

ఈ వ్యవహారాన్ని ప్రభుత్వం తిరిగి పరిశీలిస్తాందనీ, రెండుమూడు మార్పాంతరాలపై ఆలోచన జరుగుతోందనీ ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రుల మెలకువ

ఈ కార్యకలాపాలకు ఒక మంత్రి ప్రారంభోత్సవం జరిపినట్లు తెలిసిందనీ, కనీసం మంత్రులయినా మెలకువగా ఉండి, ఇటువంటి సంస్థలతో సంబంధం పెట్టుకోకుండా వుండటం మంచిదనీ శ్రీ వెంకటరెడ్డి అన్నారు.

ముఖ్య మంత్రి ఆ అభిప్రాయంతో ఏకీభవిస్తూ జరిగినదానిని ఇట్లా వివరీకరించారు. మంత్రి డాక్టరు. లక్ష్మీనరసయ్య ఈ సంస్థకు చెందిన ఒక ముద్రణాలయానికి మాత్రమే ప్రారంభోత్సవం జరిపారు. అంతేగాని ఈ డబ్బు వ్యవహార పత్రకానికి కాదు. అసలు ఆ విర్వాహకులు ముద్రణాలయాన్ని ప్రారంభించమంటూ వారద్దకే వచ్చారు. వారి పత్రకం వివరాలేమిటో తెలుపమన్నాను. వారు చెప్పింది విన్నమీదట ఏదో కుతిత్రం వున్నదని అనిపించింది. అందుచేత నేను రానన్నాను. ఈ వ్యవహారం మంచి చెడ్డ లేమిటో చూడవలసిందని పోలీసువారిని అడిశింతాను కూడాను. పరిశ్రమల మంత్రికి ఇదంతా తెలియదు. అందు చేతనే ముద్రణాలయాన్ని ప్రారంభించటానికి ఒప్పుకున్నాను.

విద్యుచ్ఛక్తిగిడ్స్ ఏర్పాటు: రాష్ట్రంపై భారం: మంత్రివెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 28: సమస్త రాంతీయ విద్యుత్ సరఫరా కేంద్రాలు ((గిడ్స్) ఏర్పాటుచేయడం తగదని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయపడిందని, వాటివిషయం నాలుగవ ప్రణాళిక ఆఖరువరకు వాయిదా వేయవలసిందని భారత ప్రభుత్వానికి సూచించినట్లు, మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో వెల్లడించారు.

ఆంధ్రకు ఫిలిం సెన్సారు బోర్డు

ప్రేక్షకమహాసభ అభ్యర్థన

తలుకు, ఫిబ్రవరి 26 ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సారు బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ గత మూడు రోజులుగా ఇక్కడ జరిగిన ఆంధ్ర ప్రదేశ్ సినిమా ప్రేక్షకుల తృతీయ మహాసభవారు తీర్మానించారు

ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రేక్షకుల తృతీయ మహాసభ ఫిబ్రవరి 22, 23 24 తేదీలలో ఇక్కడ ప్రత్యేకంగా, అత్యంత ఆకర్షణీయంగా నిర్మించబడిన వెంకట్రామయ్య నగర్ వేదికవంగా జరిగింది.

తొలిరోజు కార్యక్రమానికి కొత్తపట్టుడు శ్రీ దండమూడి రాజగోపాలరావు అధ్యక్షత వహించారు. ఆయన ప్రసంగిస్తూ ప్రజల అభిరుచులను, ఆశయాలను తీర్చి దిద్దేవి సినిమా ప్రేక్షకసంఘాలని, అవి ఇటు ప్రేక్షకుల అభిరుచులకు రూపకల్పన చేయడంతో పాటు, అటు ఉత్తమ చిత్రాల నిర్మాణానికి దోహదం చేయాలని చెప్పారు.

భారత ప్రభుత్వ సమాచార శాఖాధికారి శ్రీ ప్రతిభాది భయంకరాచార్యులు మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ, తలచిన చిత్ర పరిక్రమ ప్రజాభీరుచులకు అనుగుణంగా రూపొందించబడాలని, అది ఎవరో కొందరు వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించబడరాదని అన్నారు. ప్రజలలో ఉత్తమ అభిరుచులు నిర్మడడానికి ప్రేక్షక సంఘాలు కృషి చేయాలని ఆయన సూచించారు.

తొలుత ఆప్పావు సంఘార్యక్షులు, స్థానిక ప్రముఖులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు స్వాగతం చెబుతూ ప్రేక్షక సంఘాలు చలన చిత్రాలలోని అసభ్యతకు అనర్హ వస్త్రవేషాలను ఖండించాలని చెప్పారు. చలన చిత్రాలు కేవలం వ్యాపార దృష్టితోకాక విజ్ఞాన ప్రాప్తికి వుపయోగించే శైతిక విలువలతో, కళాత్మకంగా, ఉదాత్తమైన భావన పటిమతో కూడిన కళా ఖండాలు నిర్మించబడడానికి ప్రేక్షక సంఘాలు కృషి చేయాలని ఆయన సూచించారు.

ఆంధ్ర ప్రదేశ్ ఫిలింఫాన్సు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రసంగిస్తూ చిత్రాలపై జరిగేవిమర్శ నువ్వితంగా, నిర్మాణాత్మకంగా వుండాలని అన్నారు. 1951 నుంచి ఆంధ్రరాష్ట్ర సినిమా ప్రేక్షక సంఘం నిర్వహిస్తున్న కార్యకలాపాలను ఆయన వివరించారు.

సీనియ రాజమండ్రి ఫిలింఫాన్సు అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పైడి వెంకట్రావు మాట్లాడుతూ ప్రేక్షకులు సంఘటితులై తమ మనోభిప్రాయాలు వ్యక్తం చేయడానికి సంఘాలు అత్యవసరమని చెప్పారు.

ఈ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ ఫిలింఫాన్సు అసోసియేషన్‌వారు ప్రచురించిన "సినిరీరు"మ ఆంధ్రకేసరి" సంపాదకులు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి ఆవిష్కరించారు.

మహా సభలు జయప్రదం కావాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి.యస్. రాజు, ప్రసిద్ధ నటి కుమారి జమున, శ్రీ శ. కామరాజు, ప్రభృతులు పంపిన సందేశాలను రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ఆచార్య మాతివారాయణరావు చదివారు.

ఆప్పావు సంఘం కార్యదర్శి డాక్టర్ కోట నారాయణమూర్తి అభివందనాలతో ఇమిటేషన్ రాజుగారి ప్రదర్శనతోను రేడియో అర్టిస్టు శ్రీ పేరూరి వెంకటేశ్వరరావు "దురోధన" ఏకపాత్రాభినయంతోను తొలిరోజు కార్యక్రమం ముగిసింది.

గుంటూరు నల్లచెరువు

రజకవృత్తికి తేటా యించాలని విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 27: వందలాది రజక కుటుంబాలకు ఆధారమండి జీవనధారంగా వుంటున్న గుంటూరు నల్లచెరువును మరొక విధంగా వినియోగించక పట్టబులుకకడానికి ప్రత్యేకించి సభాయ సదవసందిగా పురపాలక సంఘాధ్యక్షుని అర్థిస్తూ గుంటూరుజిల్లా రజక జనసేవాసంఘం కార్యవర్గము తీర్మానించింది.

గత ఆదివారం నంగడిగుంటలో జరిగిన పై కార్యవర్గ సమావేశానికి శ్రీ నల్లపాటి రామయ్య అధ్యక్షత వహించారు. ఎర్రచెరువులు వెంటనే పూడ్చివేయడంవల్లను, సమాంతరంగా నీళ్లు నరపరా చేయబడనందున దోబీఘాటాలు నిరుపయోగంగా వున్నందున మంచి నీటి సౌకర్యంలేక రజకులు అనేక యిబ్బందులుపడుతున్నారని తీర్మానంలో పేర్కొనబడినది.

రజకులకు వృత్తిచెరువులు కేటాయించుటలో 892 వ నంబరు జి. ఓ.ను అమలు పరచుటలేదంటూ అందుకు తమ విచారాన్ని వెలిబుచ్చుతూ శ్రీయుతులు పి. నాగభూషణం ఎన్. రామయ్య, ఎం. వెంకయ్య, ఎల్. వెంకటేశ్వర్లు, కె. నరసింహమూర్తి, ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడారు. రజకవృత్తి సహకార సంఘాలకు సహాయపడుటకుగాను బడ్జెట్‌లో కొంత డబ్బు కేటాయించవందుకు అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆభినందించారు.

రజకవృత్తికి ప్రతిచోట మంచినీటి సౌకర్యం కలుగజేయాలని ప్రభుత్వాన్ని అర్థిస్తూ, ఫిబ్రవరిలో గుంటూరులో జిల్లా రజక జనసేవా సంఘ సభను జరుపవలసి తీర్మానాలను జిల్లాసంఘం కార్యవర్గం ఆమోదించింది. గుంటూరు రజక జనసేవా సంఘం వారు అఖిలభారత రజక జనసేవా సంఘాధ్యక్షుడు శ్రీ వేమవరపు వేంకటేశ్వర్లును సన్మానించారు.

శాంతి అవసరాలకు ధనం మళ్లింపు

బ్రిటన్ కోరిక: బట్లర్‌చే క్రొత్త పథకం సమర్పణ

జెనీవా, ఫిబ్రవరి 28: ఆయుధాల ఉత్పత్తికి వెచ్చించే భారీ మొత్తాలలో కొంత భాగాన్ని శాంతియుత అవసరాలకు మళ్ళించి, ఒక అదర్శాన్ని చూపాలని బ్రిటన్ కోరుకుంటున్నట్లు విదేశాంగమంత్రి శ్రీ ఆర్. ఎ. బట్లర్ నిన్న విలేఖరులకు తెలిపారు.

నేడు ఎదుర్కొనే పెద్ద సమస్య ప్రాథమికంగా విషయంలో కాదని, వెనుకబడిన అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించినట్టిదని చెప్పారు.

నిరాయుధీకరణ సమావేశంలో ప్రసంగించాక విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ బట్లర్ ఇలా అన్నారు:

"పాఠశాలలు, రోడ్లు, విద్య, గృహనిర్మాణం, మున్నగువాటికి ఖర్చు చేయదగు డబ్బు బోలెడున్నది. కనుక ఆయుధాల ఉత్పత్తికి వెచ్చించే డబ్బులో కొంత ఇందుకు మళ్ళించడం ద్వారా నిరాయుధీకరణను సాధించగలిగితే, బ్రిటన్ ఈ విషయంలో ఒక అదర్శాన్ని వెలకొల్పదలచింది."

నేడు నిరాయుధీకరణ సమావేశానికి శ్రీ బట్లర్ ఒక నవసూత్ర పథకాన్ని సమర్పించారు. దీనిని పాశ్చాత్య, తటస్థ దేశాల ప్రతినిధులు సమర్థించారు. కాని రష్యన్ ప్రతినిధి మాత్రం పూర్తిగా వ్యతిరేకించారు.

సమితి శాంతి సంరక్షక శక్తిని కలిగి ఆ పాత్రను సమర్థతతో నిర్వహించగలగాలని బట్లర్ పథకం సూచించింది. నిరాయుధీకరణ ద్వితీయ, తృతీయ, దశలలో అంతర్జాతీయ శాంతి స్థాపక పై నిపుణుల నిర్మాణం గురించిన చర్చలకు బ్రిటన్ సిద్ధమేనని శ్రీ బట్లర్ చెప్పారు.

అమెరికా ప్రతినిధి శ్రీ విలియం. సి. ఫాస్టర్ మాట్లాడుతూ బట్లర్ ప్రసంగం ఈ సమావేశం లక్ష్యం సాధించడానికి ఎంతయితా దోహదం చేయగలదన్నారు. ఇటాలియన్ ప్రతినిధి శ్రీ ఫ్రాన్సిస్కో కామాచెట్టి ఈ ప్రసంగం చాలా హేతుబద్ధమై నదిగా వర్ణించారు.

ద. వియత్నాంలో అమెరికా జోక్యం

అంతం కావాలని రష్యా ప్రకటన

మాస్కో, ఫిబ్రవరి 28: దక్షిణ వియత్నాంలో ఉన్న తన సైనిక సిబ్బందిని, సాధన సంపత్తిని అమెరికా ఉపసంహరించుకోవాలని రష్యా కోరినట్లు టాస్ వార్తాసంస్థ నేడు ప్రచురించిన "అనుమతి పొందిన ప్రకటన" తెలియజేసింది.

"అమెరికా, దాని అనుయాయులు తగాదా లను శీఘ్రతం చేయటంవల్ల దక్షిణ వియత్నాం సమస్య మరింత జటిలమవుతుంద"నికూడా ఆ ప్రకటన తెల్పింది.

అమెరికన్లు "దక్షిణ వియత్నాం వ్యవహారాలలో తమ జోక్యాన్ని అంతమొందించుకుని ఆ దేశంలో ఉన్న తమ సైనిక సిబ్బందిని, సాధన సంపత్తిని ఉపసంహరించుకోవాల"న

నిర్బంధపుపొదుపువసూలు పథకానికిస్వస్తి:బదులుగావార్షిక డిపాజిట్ పథకం అమలు

కంపెనీలపై 'సర్ టాక్స్':సంపదపన్ను, మరణ సుంకాల పెంపు:ఖర్చుపైపన్ను తిరిగిఏర్పాటు

కొత్త పన్నులద్వారా అదనంగా 40 కోట్లు వసూలు

న్యూఢిల్లీ, మార్చి 1

కంపెనీల లాభాలపై అదనపు లాభాలపన్ను స్థానే, సర్ టాక్స్ విధించటం, నిర్బంధ డిపాజిట్ పథకం రద్దుచేసి, దాని స్థానంలో సాలుసరి రు 15 వేలకు పైబడిన ఆదాయం వచ్చే వారికి "వార్షిక డిపాజిట్" పథకాన్ని ప్రవేశపెట్టటం, ఖర్చు మీద పన్ను తిరిగి ప్రవేశపెట్టటం అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న లోక్‌సభలో ప్రవేశపెట్టిన 1964-65 సంవత్సరం బడ్జెట్‌లో కొన్ని ప్రధానాంశాలుగా పేర్కొనవచ్చు.

నిర్బంధ డిపాజిట్ పథకం రద్దుచేయబడుతుందన్న సూచనపట్ల సభలో అన్నివర్గాలవారు హర్షం వెల్లడించారు.

పెద్దపెద్ద ఆస్తులను ఒకతరంవారు మరొక తరానికి సంక్రమింపజేయడాన్ని నిరోధించే నిమిత్తం మరణసుంకపు రేట్లను హెచ్చించాలనీ, ఆస్తులను కానుకగా బదిలీ చేయడాన్ని నిరోధించేందుకు దానాలపన్ను పెంచాలనికూడా అర్థికమంత్రి తలపెట్టారు.

అర్థికమంత్రి ఈ దిగువ పన్ను ప్రతిపాదనలు చేశారు

కంపెనీల రంగం

కార్పొరేషన్లమీద ప్రస్తుతం విధిస్తున్న 25 శాతం రాబడిపన్ను, 25 శాతం అదనపు పన్ను అలాగే ఉంటాయి. కంపెనీల లాభాలపై ఇప్పటి అదనపు లాభాలపన్నుస్థానే సర్‌టాక్స్ విధించాలని సంకల్పించారు. ఈక్విటీ, ప్రిఫరెన్సు షేర్లు పెట్టుబడులు, రిజర్వులు, డిబెంచర్లు, అనుమతిపొందిన ఆర్థికసంస్థనుంచి తీసుకునే ఋణాలు, పెట్టుబడి అప్పులను సమకూర్చుకొనడానికి బ్యాంకులనుంచి లేక విదేశీవర్గాలనుంచి వచ్చే సంవత్సరాలు, అంతకుపైబడిన కాలానికి తీసుకునే ఋణాలు ఇందుకు పెట్టుబడి స్థిరపదికగా పరిగణిస్తారు. కంపెనీలపై మామూలుగా విధించేపన్ను ఇప్పటిమాదిరిగా 50 శాతంగానే వుంటుందిగానీ, మిగిలిన లాభాలలో 10 శాతం పెట్టుబడి ప్రాతిపదికపై తీసివేయగా వచ్చినదానిపై 40 శాతం చొప్పున సర్‌టాక్స్ విధించబడుతుంది.

దేశఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైనస్థానం ఆక్రమిస్తున్న కొన్ని పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించేనిమిత్తం, అని మామూలుగా చెప్పింపబడినవన్ను, సూపర్‌టాక్స్‌లో 10 శాతానికి సమానంగా కార్పొరేషన్ పన్ను ముందర ఇవ్వాలని సంకల్పించారు.

హెచ్చు డివిడెండ్లమూలంగా కలిగే అదనపు ఆర్థిక వదుపాయాలను వ్యర్థ చెయ్యడాన్ని నిరుత్సాహపరిచేందుకు, ప్రిఫరెన్సు పెట్టుబడి మినహా ఇతరమైన పెట్టుబడిపై డివిడెండ్‌గా పంపిణీచేయ్యే మొత్తాలమీద 7½ శాతం చొప్పున పన్ను విధించబడుతుంది. చట్టాన్ని అనుసరించి నిర్బంధ డివిడెండ్ చెల్లించవలసినచో సందర్భాలలో ఈ పన్ను వర్తించదు. కొత్త కంపెనీలు ప్రిఫరెన్సు పెట్టుబడిమీదకాక, ఇతర పెట్టుబడిపై 10 శాతంవరకూ వంచే డివిడెండ్‌మీద ఐదేళ్ళవరకూ ఈ పన్ను మినహాయించబడుతుంది.

కంపెనీలమధ్య వంపిణీ అయ్యే డివిడెండ్లకు సూపర్‌టాక్స్ ఉండదు. కంపెనీలు తమవద్ద పనిచేస్తున్న భారతీయ సిబ్బందిలో ఒక్కొక్కరికి సాలుసరి రు 60 వేలకుమించి పారితోషికం ఇవ్వటంవల్ల అయ్యే ఖర్చుకు అనుమతి నిరాకరిస్తూ రాబడిపన్నుచట్టంలో ఉన్న నిబంధనలను తొలగించాలని కూడా సంకల్పించారు. అయితే కంపెనీ తమ సిబ్బందికి-భారతీయులకు విదేశీయులకుకూడా-జీతాలుకాక ఇతరత్రా సమకూర్చే లాభాలకోసం చేయవలసిన ఖర్చుమొత్తం ప్రతి ఉద్యోగి జీతంలో 20 శాతానికి పరిమితంచేస్తూ చట్టంలో ఒక కొత్త నిబంధన ప్రవేశపెట్టాలని తలపెట్టారు. ఈ పరిమితికి మించి చేసేఖర్చును, పన్ను మదింపుకై లెక్కచేసే కంపెనీ ఆదాయంనుంచి తీసివెయ్యరు. జేంలో ఉన్న వాటాదారులకు వచ్చే డివిడెండ్లమీద విధించే రాబడిపన్నును 30 శాతంనుంచి 20 శాతానికి తగ్గించాలని కూడా నిశ్చయించారు.

మరణశాసనంలో ప్రధాన కార్యాలయాలు లేని కంపెనీలపై సూపర్‌టాక్స్ రేటును హెచ్చించాలని సర్ చార్జీ రు. ఈ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ద్వారా సంపాదిస్తున్న ఒప్పందంక్రింద భారత సంస్థలనుంచి వచ్చే డివిడెండు, రాయల్టీలు, సాంకేతిక సేవలకు ఫీజులుకాక ఇతరత్రా వచ్చే రాబడిపై పన్ను 38 శాతంనుంచి 40 శాతానికి పెంచబడుతుంది. రాయల్టీల నుంచి, సాంకేతిక సేవల ఫీజులనుంచి వచ్చే ఆదాయాలపై 25 శాతం చొప్పున సూపర్‌టాక్స్ విధించబడుతుంది.

ప్రజలకు చిక్కువగా సంబంధం ఉన్న కంపెనీలు, లేదా కేవలం పబ్లిక్ కంపెనీల అనుబంధ సంస్థలు, అనగా 1961 రాబడి పన్ను చట్టంలోని 104 వ సెక్షన్ కిందించే కంపెనీలు మినహా మిగతావాటిపై సూపర్‌టాక్స్ రేటు 25 శాతంనుంచి 35 శాతానికి పెంచబడుతుంది. నిర్ణీత పరిశ్రమలను మినహాయిస్తూ పన్నుకంపెనీలు రాబడిపన్ను, సూపర్‌టాక్సులలో 10%కు సమానమైన మొత్తాన్ని మందగా పొందే బుకంటుంది

కేవలం వ్యాపారంకోసం ఖర్చుచేసిన మొత్తాలు మినహాయింపుకలుగు ఖర్చుగా అనుమతించేందుకు రాబడిపన్ను చట్టంలో సడు ఎంతుంది. కొన్నిరకాల ఖర్చు విషయంలో అనుపాయాన్ని దుర్వినియోగం చేసుకొనటం జరుగుతున్నది. ప్రస్తుత అధికారంకు ఈ పైఖరే చాలావరకూ కారణమని భావించవచ్చు. ఈ ఖర్చులలో కనీసం కొన్నిటిపై అదుపు అవసరం. ఇందునిమిత్తం పన్నుల బిల్లులో ఒక సవరణను పొందుపరచబడింది.

అభివృద్ధి ముందర ఇప్పటివలెనే మరికొంత కాలం లభిస్తుంది. అయితే అది 1966 ఏప్రిల్ 1 వ తేదీ అవతరం కొనసాగుతుందనుకునే వీలులేదు. పరిశ్రమల అభివృద్ధి, సంక్షేమాలను దృష్టిలో ఉంచుకుని ఈ హెచ్చరిక చేయటమైనది.

వ్యక్తులపైన రాబడిపన్ను

వ్యక్తుల రాబడిపన్ను వ్యవస్థ పునర్వ్యవస్థీకరించబడుతోంది. పిల్లల రేట్లు సవరించబడి సంతృప్తమైన షెడ్యూల్ తయారు అవుతుంది. ఇందులో పెక్కురకాల సర్ చార్జీలు విలీనం చెందుతాయి. దీనిమూలంగా అన్ని స్థాయిలలో పన్నుకూడా తగ్గుతుంది. ఈ మార్పువల్ల స్వల్పాదాయ వర్గాలపై ఇప్పటి కంటే తక్కువభారం పడుతుంది.

రు 1 లక్షకు పైబడిన అర్థిత ఆదాయాలపై 10 శాతం చొప్పున, రు 10 వేలకు పైన రు 25 వేలకులోపు ఆనార్జిత ఆదాయాలపై 12½ శాతం చొప్పున కేంద్ర సర్ చార్జి విధించాలని సంకల్పించారు. రు 25 వేలకు పైన, రు 75 వేలకు లోపు ఆనార్జిత ఆదాయాలపై 15 శాతం చొప్పున, రు 75 వేలకు పైబడిన మొత్తంమీద 17½ శాతం చొప్పున సర్‌చార్జి విధించబడుతుంది.

నిర్బంధ డిపాజిట్ పథకం రద్దు

నిర్బంధ డిపాజిట్ పథకం అమలును నిలిపివేస్తారు. దానిస్థానే సాలుసరి రు 15 వేలు పైబడిన ఆదాయం కలవారికి "వార్షిక డిపాజిట్" పథకం ప్రవేశపెట్టబడుతుంది. రు 15 వేలునుంచి రు 20 వేలు వరకు ఆదాయాలు కలవారినుంచి 5 శాతం చొప్పున, రు 20 వేలనుంచి రు 40 వేలవరకు ఆదాయాలు కలవారినుంచి 7½ శాతం చొప్పున, రు 40 వేలనుంచి రు 0 వేలవరకు ఆదాయాలు కలవారినుంచి 10 శాతం చొప్పున, రు 70 వేలకు పైబడిన ఆదాయాలు కలవారినుంచి 12½ శాతం చొప్పున ఈ డిపాజిట్‌కోసం వసూలుచేస్తారు. చేతిలో ఉన్న భారతీయులు నిర్బంధంగా ఈ డిపాజిట్ చేయవలసిఉంటుంది. ఈ డిపాజిట్ చేయబడిన సంవత్సరంలో, మొత్తం ఆదాయాన్ని లెక్కచూచే ఎప్పుడు దీనిని మినహా ఇస్తారు. మదింపుజరిగి ఒకసంవత్సరం పూర్తి అయిన వెంటనుంచి 10 సాలుసరి సమాన వాయిదాలలో ఈ డిపాజిట్లు అసలువడ్డీ తిరిగి చెల్లిస్తారు. 1964-65 లో చేసే డిపాజిట్లకు సాలుసరి 4 శాతానికి కాస్త ఎక్కువగా చక్రవడ్డీలభిస్తుంది." అయితే ఏ ఏటికి ఆ యేడు తిరిగి చెల్లించే డిపాజిట్లను, ఆయాసంవత్సరాలలో వచ్చిన ఆదాయంలో భాగంగా పరిగణిస్తారు.

ఈ పదుపాయాన్ని వ్యక్తుల ప్రతిపదికపై నటులకు, కళాకారులకు, రచయితలకు కూడా వర్తింపచెయ్యాలని సంకల్పించారు.

పన్నుఎగవేత నిరోధానికి చర్యలు

పన్ను ఎగవేతను నిరోధించేందుకు దిగువ చర్యలు అమలు చెయ్యాలని సంకల్పించారు. (1) ప్రతి పన్నుల లెక్కల జాబితాతోపాటు, అది పరిపూర్ణమేనన్న ప్రకటన ఒకటి జతపరచాలి (2) జాబితాలో పేర్కొన్న ప్రకారం పన్నుముత్తాన్ని, జాబితాదాఖలు చేసిన కొన్ని ఒక నెలలోపల ఒకేమొత్తంగా డిపాజిట్ చెయ్యాలి. అట్లా చెయ్యకపోతే పన్ను చెల్లించువారుపై పెద్ద జరిమానా విధించవచ్చు. (3) ఆదాయాన్ని దాచినట్లయితే జరిమానా విధించడానికి చట్టంలో ఖర్చుతున్న నిబంధనను సవరిస్తారు. ఒకవ్యక్తి చూపిన ఆదాయం, మదింపుచేయబడిన ఆదాయంలో 20 శాతానికి తక్కువగా ఉంటే, అతడు తన నిజాయితీని ఋజువు పరచకుంటే తప్ప, కొత్త నిబంధనను అనుసరించి అతడు తన ఆదాయాన్ని కప్పిపుచ్చినట్లే పరిగణించబడుతుంది. (4) దాచివేయబడిన సంపదను సోదా చేసేందుకు విస్తృతమైన అధికారాలు తీసుకోవాలని సంకల్పించారు ఈ కొత్తఅధికారాలను కట్టుదిట్టంగా వినియోగించుకుంటారు (5) రాబడిపన్ను చట్టంలోని రహస్య రక్షణ నిబంధనను, అలాంటి ఇతర చట్టాలను రద్దు చెయ్యాలని తలపెట్టారు. ఈ చర్యల సమిష్టిప్రభావం పన్నుల వసూలుకు ప్రయోజనకరం కాగలదని, నిజాయితీగా పన్ను చెల్లించేవారికి మరింత న్యాయం సమకూరగలదనీ ఆశిస్తున్నారు.

మరణశాసనంలో నివసిస్తూ పనిచేస్తున్న విదేశీ పౌరులకు వారు చెల్లించవలసిన రాబడిపన్ను, సూపర్ టాక్స్ విషయంలో ఒక మినహాయింపు పదుపాయం కల్పించాలని సంకల్పించారు. 21 సంవత్సరాల లోపు వయస్సుకల ఇద్దరు పిల్లలవరకూ బిడ్డకు రు. 2 వేలు చొప్పున ఈ పన్నులలో ముందర ఇవ్వబడుతుంది. అయితే ఆ పిల్లలు భారతదేశానికి వెలుపల చదువుకుంటున్నవారై ఉండాలి.

గ్రామసౌను రికార్డులమీద సుంకాన్ని పూర్తిగా ఎత్తి వేయదలచినట్లు అర్థికమంత్రి ప్రకటించారు. అదేవిధంగా సోదాలలో ఉపయోగించే కార్బన్‌పేపర్ ఆక్సాయిడ్‌మీద అప్పు మిగతా ఆన్నిరకాల గ్యాసులమీద, తక్కువ ఓల్టేజిగల ఎలెక్ట్రిక్ మోటార్లమీద సల్ఫ్యూరిక్ ఆసిడ్ మినహా తక్కిన అన్నిరకాల యాసిడ్‌లమీద సుంకము పూర్తిగా రద్దు చేయబడుతుంది.

ఎక్సయిజు సుంకాలు.

ఎక్సయిజు, కస్టమ్సుసహా సర్దుబాటు పన్నులలో కొద్ది మార్పులు చేయదలచామనీ, మొత్తముమీద ఈ మార్పుల ప్రభావము అర్థిక వ్యవస్థకు ఆశ్చర్యకరము కలిగించదని శ్రీ కృష్ణమాచారి చెప్పారు.

సుంకాల తగ్గింపువల్ల రు. 486 లక్షలు నష్టము వస్తుందనీ, పరోక్ష పన్నుల (ఎక్సయిజు సుంకాలు) లో మార్పులవలనముగా నికరముగా రు 1954 లక్షలు అదనముగా వస్తుందనీ, అందులో [illegible] లక్షలు రాష్ట్రాలకు వెడుతుందనీ చెప్పారు.

సిగరెట్లుమీద పన్ను

ఒక రకానికి చెందిన సిగరెట్లపై పన్ను తగ్గించి మరోరకము సిగరెట్లమీద కొద్దిగా పన్ను హెచ్చించబడుతుంది.

ఉత్పత్తి ఒకరకమునుంచి మరొకరకము సిగరెట్లకు మారకుండా నిరోధించడానికి సంకల్పించిన చర్య ఇది.

సన్న నూళ్ళపై పన్ను

నూలు వస్త్రాలపై వున్న ఎక్సయిజు సుంకాన్ని నూలుకు, తయారైన వస్త్రాలకు బదిలీచేసే పద్ధతి నిస్తరించవలయాలని సంకల్పించారు

దిగుమతి చేసుకున్న ప్రత్తితో తయారు చేయబడిన నన్నబ, అతినన్నము మార్కెట్లపై లాభాలు ఎక్కువగా వస్తున్న దృష్ట్యా వాటిపై పన్ను ఎక్కువ డ్యూటీదము అవసరమవుతోందన్నారు.

పరోక్ష పన్నులవల్ల 1964-65 సంవత్సరములో అదనముగా రు 25 కోట్లకు పైగా ఆదాయం అంచనా చేశారు.

ఎండుకొబ్బరి, పళ్ళపై పన్ను హెచ్చింపు

ఎండు కొబ్బరి, ఎండు పళ్ళు, కాస్టిక్ సోడాలపై కస్టమ్సు సుంకాలు పెరుగుతాయని, ఎనిటారిక్ పిలువలో కొన్ని మాపాల క్రితం మార్పు రాకపూర్వం పన్నుభారం ఎంత వున్నదో ఇప్పుడు దాదాపు అంతే వుంటుందని ఆయన చెప్పారు.

"కంపెనీల పన్ను వ్యవస్థను పునర్నిర్మిస్తున్నామని అర్థికమంత్రి ప్రకటించారు.



ఫిబ్రవరి 29 తేదీ సాయంత్రం 1964-65 బడ్జెట్ ప్రతిపాదనలను సమర్పించడానికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతోకలసి లోక్‌సభకు వెడుతున్న అర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి.

64-65 కేంద్ర బడ్జెట్ అంచనాల సంక్షిప్త స్వరూపం

(లక్షల రూపాయలలో)

	బడ్జెట్ అంచనాలు 1963—64	సవరణ అంచనాలు 1963—64	బడ్జెట్ అంచనాలు 1964—65
ఆదాయం	183618	191368	209512
వ్యయం	185240	182534	204131
	—1622	+8834	+5381

ఆదాయం వివరాలు (లక్షల రూపాయలలో)

	1963—64	1963—64	1964—65
కస్టమ్స్	30120	32000	33000+637
ఎక్సైజు సుంకాలు	68751	70347	75039+19,15
కంపెనీల పన్ను	22200	27500	29500+1100
ఆదాయంపై పన్ను	12005	11571	14155
మరణ- సుంకాలు	12	13	13+5
సంపద పన్ను	940	1000	1000+20
వ్యయంపై పన్ను	10	17	5
దానాలపై పన్ను	95	110	110+2,00
పోస్టల్ రెవిన్యూ	1987	2046	2157
ఋణాల మూలం ద్వారా	21705	22046	25214
పరిపాలనా సర్వీసులు	676	825	898
సాంఘిక అభివృద్ధిపనులద్వారా	3161	2925	2813
బహుళార్థ ప్రాజెక్టులు	45	15	11
పబ్లిక్ వర్క్స్	438	377	375
రవాణా తంతి, తపాలా	746	720	681
కరెన్సీ, మింట్	7368	5737	5373
చిల్లర, మల్లర	2493	1748	1729
ఇతర వర్దుబాటుల్లద్వారా	2766	2911	3108
అసాధారణ వడ్డుల ద్వారా	8108	9408	14331
మొత్తం ఆదాయం	1836,18	1913,68	2095,12

(లక్షల రూపాయలలో)

వ్యయం వివరాలు	బడ్జెట్ అంచనాలు 1963—64	సవరణ అంచనాలు 1963—64	బడ్జెట్ అంచనాలు 1964—65
పన్నులు, సుంకాలు వగైరా వసూళ్లకు	2383	2367	2534
ఋణాల తీర్మానంపై	28024	28206	31841
పరిపాలనకొరకు ఖర్చు	8828	8045	8184
సాంఘిక అభివృద్ధిపనులకు	15540	14694	16814
బహుళార్థ ప్రాజెక్టులపద్దుపై	196	136	184
పబ్లిక్ వర్క్స్ పద్దుపై	2094	2196	2021
రవాణా, తంతి, తపాలా	979	870	1018
కరెన్సీ, మింట్	1724	1676	1733
చిల్లర మల్లర			
పెన్షన్లు	1068	1077	1104
కాందీశీకులపై	841	1176	846
ఇతర ఖర్చులు	9189	6946	7901
నిరాలాలు, ఇతర చిల్లర వర్దుబాట్లు:			
రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు గ్రాంట్లు	21755	23570	28908
కేంద్ర ఎక్సైజు మంత్రాలలో రాష్ట్రాల వాటా	12807	13599	14098
మిగతా ఖర్చు	342	346	413
అసాధారణ వడ్డులు	8619	8406	14752
రక్షణ వ్యయం	70851	69255	71780
మొత్తం ఖర్చు	1852,40	1825,34	2041,31
	(—)16,22	+88,34	+53,81 +40,27

ఆదాయపు పన్ను వ్యవస్థలో మార్పులు

సర్‌చార్జి పన్నులో విలీనం: కొద్దిరాబడి గలవర్గాలకు సదుపాయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:

ఆదాయపు పన్నుమీద, సూపర్‌టాక్స్‌మీద నిరుడు విధించిన సర్‌చార్జీని మరో రూపంలో వచ్చేఏడు కొనసాగిస్తారు. సర్‌చార్జీని ఆదాయం పన్నులోనూ, సూపర్‌టాక్స్‌లోను కలిపివేస్తారు.

ఇందువల్ల, అన్ని స్థాయిలలోనూ ఆదాయం పన్ను తగ్గుతుందని శ్రీ కృష్ణమాచారి చెప్పారు

ముఖ్యంగా తక్కువ రాబడిగల వర్గాలకు బాగాలాభిస్తుంది. ఉదాహరణకు, వివాహితుడై, ఒకబిడ్డను ఎక్కువమంది పిల్లలున్నవ్యక్తి వార్షిక ఆదాయం 5000 ఉన్నట్లయితే, వచ్చేఏడు రు 84 లు పన్నుకడితే సరిపోతుంది. ఇప్పుడు ఈ వ్యక్తికట్టే పన్ను రు 241.

రు 15000 ఆదాయంవచ్చే వ్యక్తి వర్తమానసంవత్సరంలో రు 1881 పన్ను చెల్లిస్తుండగా, వచ్చేఏడు చెల్లించాల్సిన పన్ను రు 1581 మాత్రమే. అంటే సాలీనా పన్నులో రు 300 కలిసివస్తుందన్నమాట.

ఆదాయపుపన్ను, సూపర్‌టాక్స్‌లో సర్చార్జీని విలీనాన్ని వర్తమాన సంవత్సరంనుంచి-అంటే వెనుకటినుంచీ అమలుజరుపుతారు.

రు 10 వేలు ఆదాయంవచ్చేవారు ఇప్పుడు రు 930 చెల్లించాల్సి ఉండగా వచ్చే ఏడు రు 709లు మాత్రం చెల్లిస్తేచాలు.

పెట్టుబడి లాభాలుమినహా ఇతర రకాల ఆదాయాలపై పన్నురేట్లు 1964-65 లో ఈ దిగువవిధంగా ఉంటాయి.

(1) కంపెనీలు గాకుండా వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు, రిజిస్టరుకాని సంఘాలు, వ్యక్తులతోకూడిన అసోసియేషన్లు, వీళ్ల విషయంలో ఆదాయం పన్నుపై సూపర్‌టాక్స్‌పై వసూలు సర్చార్జీలు (ఆదాయపుపన్నుపై ఆదనపు సర్చార్జీ సహా) ఎత్తివేసి ఒకేరకం సర్చార్జీ విధించబడుతుందని అర్థితమైన ఆదాయం లక్ష రూపాయలకుమించని సందర్భంలో ఆ మొత్తంపై సర్చార్జీ ఉండదు. లక్షరూపాయలకు మించినట్లయితే, ఆదాయం పన్నుపైనా, సూపర్‌టాక్స్‌పైనా 10% చొప్పున సర్చార్జీ విధించబడుతుంది.

అనార్జితమైన ఆదాయం 10 వేలకు మించినట్లయితే సర్చార్జీ విధించబడుతుంది ఈ జాబితా ఆదాయం 10 వేలు 25 వేలు మధ్యలోనైతే 12.5% 25-75 వేలమధ్య ఉన్నట్లయితే 15% చొప్పున 75 వేలు మించినట్లయితే 17½% చొప్పున సర్చార్జీ విధించబడుతుంది.

పన్ను ఎగవేయకుండా కట్టుదిట్టాలు

బడ్జెటు ప్రతిపాదనల అమలుకు లోక్‌సభలో పన్నులబిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29:

అర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు లోక్‌సభలో 1964-65 సంవత్సరపు బడ్జెటు ప్రతిపాదనలను అమలుజరుపుటకు ఉద్దేశించిన పన్నుల బిల్లులు ప్రతిపాదించారు.

వాటాధనము లేనికంపెనీలు మినహా మిగతా కంపెనీలు అన్నింటిపై వా అదనపు లాభాలపై కొత్తపన్నును విధించే కంపెనీ (లాభాల) సర్ టాక్సుబిల్లును కూడా శ్రీ కృష్ణమాచారి ప్రతిపాదించారు.

జాతీయాభివృద్ధికిగాను సాధన సంపత్తివి నమకూర్చేనిమిత్తము, కొన్నివర్గాల వన్ను చెల్లించేవారిని ఈ బిల్లుద్వారా వార్షిక డిపాజిట్ క్రిందకు తీసుకొని రాదలచారు.

ఆదాయంపన్ను ఎగవేతను అరికట్టుటకు ప్రభుత్వమునకు ఈ బిల్లుద్వారా విశేషాధికారము లభిస్తున్నది.

తాము ఇచ్చిన లేఖల ఆధారముగా చెల్లించవలసిన పన్ను రు 500 లు దాటితే 30 రోజులోగా పన్ను చెల్లించాలని, ఈ వ్యవధిలోగా పన్ను చెల్లించకపోతే చెల్లించవలసిన పన్నుపైన 50% కు మించకుండా అపరాధము వసూలు చేయుటకువీలుగా ఆదాయం పన్నుచట్టములో ఒక షరతును జేర్చదలచారు.

పన్ను చెల్లించేవారు ఇచ్చే లెక్కలు నిర్ణయించబడిన ఆదాయంకంటె 90%కు తగ్గిన ఎడల ఆదాయాన్ని మభ్యపరచినట్లు, లేదా తప్పుడు లెక్కలు ఇచ్చినట్లు భావించబడి; రుజువు చేసుకుంటె తప్ప లేకపోతే ఆపరాధమునకు లోనౌతారు.

ఇల్లాంటి వేరాలకు ప్రస్తుతము చట్టము క్రింద ఆరు నెలలవరకు విడిఖయిదు, వెయ్యి రూపాయలవరకు జుల్మానా లేదా రెంటినీ విధించే ఏర్పాటువుంది. ఈ బిల్లులో ఆరు నెలలనుంచి రెండు సంవత్సరాలవరకు కఠిన శిక్ష విధించే అవకాశము కల్పించారు.

భవనాల సోదా

కోరినప్పుడు కాతా పుస్తకాలను, పత్రాలను చూపించినప్పుడు ఏ ఇంటినైనా సోదా చేయవలసిందిగా ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంటు కమిషనరు లేదా ఇన్‌కంటాక్సు ఆఫీసర్లను కోరే అధికారము ఈ బిల్లుద్వారా ఇన్‌కంటాక్సు ఆఫీసర్లకు ఇవ్వదలచారు.

పన్ను చెల్లించేవారికి సంబంధించిన పత్రాలలోని సమాచారమును వెల్లడించగూడదనే నిషేధమునకు సంబంధించిన షరతులను తీసివేయదలచారు.

సర్‌టాక్సుకు సంబంధించిన పెట్టుబడిలో సాధారణ పెట్టుబడులు, ప్రిఫరెన్సు పెట్టుబడులు, నిల్వలు, డిబెంచర్లు, పరిగణించబడిన అర్థిక సహాయసంస్థలనుండి పొందిన ఋణాలు, వదేళ్లు అంతకుమించిన వ్యవధిలో బ్యాంకులనుంచి తీసుకున్న అప్పులు. విదేశాలనుండి పెట్టుబడివృద్ధికి లభించిన మొత్తాలు చేరుతాయి. పన్ను చెల్లించిన తరువాత మొత్తము పెట్టుబడిలో 10% మినహాయించినతరువాత మిగిలే లాభాలపై 40% సర్‌టాక్సు విధించబడుతుంది.

కంపెనీకి 'చట్టరీత్యా ఇవ్వవలసిన మినహాయింపులు' నిర్ణయించే సందర్భమున పన్ను క్రిందకుమన్నే లాభాలను పెట్టుబడిని లెక్కకట్టుటకు సంబంధించిన నిబంధనలు బిల్లులోని ఒకటవ, రెండవ అనుబంధాలలో ఇవ్వబడినవి.

దాద్రా నగర్‌హవేలీ, గోవా, డామన్, డయ్యూ, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతాలలోని పన్ను చెల్లించవలసిన వీధైనా ఒక వర్గానికి సర్‌టాక్సును మినహాయించుటకు లేదా రేటును తగ్గించుటకు లేదా వీధైనా మార్పులు చేయుటకు బిల్లులో అవకాశము కల్పించబడింది.

కంపెనీ లాభాలపై సర్ టాక్సు

పన్నులబిల్లు తోపాటు ప్రవేశపెట్టబడిన కంపెనీ (లాభాల) సర్‌టాక్సు బిల్లుద్వారా అనుమతించబడిన మినహాయింపులకు అతీతముగా వుంటే కంపెనీల లాభాలమీద ప్రత్యేకముగా 40% పన్ను విధించబడుతున్నది.

కొన్నిరకాల ఆదాయం, కొన్నిమొత్తాలు, చెల్లించవలసిన ఆదాయంపన్ను అదనపు పన్నులు పోను మొత్తము ఆదాయం పెట్టుబడి, నిల్వలు, అవ్యయమైన కొన్ని మొత్తాలలో 10% దాటినా, లేక రెండు లక్షల రూపాయలు ఏది ఎక్కువ అయితే దానిమీద పన్ను విధించబడుతుందని బిల్లు ఉద్దేశ్యాలు, కారణాలలో పేర్కొన్నారు

పన్ను విధించనున్న లాభాలు, అనుమతించబడిన మినహాయింపులకు మించినప్పుడు 40% చొప్పున సర్‌టాక్సు విధించాలని బిల్లులో వుంది.

ఖర్చుల పన్ను

1957 నంబరు ఖర్చుల పన్నుచట్టము క్రింద పన్ను విధింపు ఈ బిల్లుద్వారా పునరుద్ధరించబడింది. సూపర్ ప్రాఫిట్సు చట్టముక్రింద వసూలు నిలిపివేయబడింది.

మరణసుంకాల చట్టముక్రింద పన్ను రేటును ఈ బిల్లుద్వారా మారుస్తున్నారు. ఆస్తివిలువ రు 20 లక్షలకు మించిన అంచెకు విధించే పన్నురేటు 40% నుండి 85% కు హెచ్చించారు.

పన్నుల బిల్లుద్వారా మరణసుంకాల చట్టము, సంపదచట్టము, దానాలచట్టములో మార్పులు జరిగాయి దానాలచట్టములో ఒకవ్యక్తి తన భార్యకు అంతకుపూర్వము ఏదైనా ఒక సంవత్సరము, సంవత్సరాలమీద ఇచ్చిన దానము మినహాయింపు పరిమితిని లక్షనుండి 50 వేల రూపాయలకు తగ్గించబడింది. ఈ మూడు చట్టాలలోని పన్ను రేట్లలో మార్పులు చేయదలచారు.

ఎండువళ్లమంచి, నూలు వస్త్రాలవరకు ఆనేకవస్తువులమీదకన్నుమసుంకాలను పన్నులు వెల్లడించారు మారుస్తున్నారు

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వంపిణీలద్వారాను, లేదా అనుబంధము తెలిసిన వస్తువుల వుత్పత్తి ద్వారా వచ్చే లాభాలపై చెల్లించవలసిన సర్‌టాక్సులో భారతీయ కంపెనీలు, లేదా భారత దేశంలో డివిడెండు చెల్లించుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకున్న కంపెనీలకు 20%ముందర పొందే సౌకర్యం ఈబిల్లులో కల్పించబడింది. 1964-65 సంవత్సరం తరువాత కాలి తాను సంస్కరించే అధికారం ప్రభుత్వానికి వుంటుంది.

సర్‌టాక్సు ముందరాపొందుటకు అర్హత కలిగిన వస్తువుల జాబితాలో ఈ క్రిందివస్తువులు వున్నాయి: ఇనుము, ఉక్కు, పైప్రోఆలాయిస్, ప్రత్యేక ఉక్కు అల్యూమినియం, రాగి, సీసము, తుత్తునాగము, జింకు, లిగ్నైటు, ముడిఇనుము, లాక్షయిట్ పరిశ్రమల అభివృద్ధిచట్టంలో నిర్వచించబడిన పారిశ్రామిక యంత్రాలు, బాయిలర్లు, ఆవిరి ఉత్పాదకయంత్రాలు, కర్మాగారాలు, టర్బయినులు, అంతఃదహనకేంద్రయంత్రాలు, విద్యుచ్ఛక్తివంపిణీ, యంత్రసామగ్రి, సన్నిహితమైన పరికరాలు, ట్రాక్టర్లు, త్రవ్వకము యంత్రాలు, కాస్టింగులు, ఫోర్జింగులు, సిమెంటు ఎరువులు. కాగితము, కాగితముగుజ్జు, టీ, కాఫీ, రబ్బరు, కొన్నిరకాల యంత్రాలకు వాడే విభాగాలు.

సర్‌టాక్సు ఆదాయంపన్నుకాక ద్వారా అమలు జరుగుతుంది.

తక్కువ ప్రాధాన్యంగల దిగుమతుల కోత

వచ్చేఏడాది తప్పదని షా సూచన: ముఖ్య వనరులు తీర్చే కృషి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28, వచ్చే అర్థిక సంవత్సరంలో పరిశ్రమల ముఖ్యవనరులు తీర్చడానికి ప్రభుత్వం వీలయినంత కృషి చేయగలదని, అయినా, దిగుమతులు తక్కువ ప్రాధాన్యం గలవి-కోసి వేయవలసివస్తుందని అంతర్జాతీయ వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనూభాయిషా వెల్లడించారు. చాలా లాభదాయకమయిన పరుకుల దిగుమతినికూడా కోసివేసి, ముమ్ముందు వాటిని ప్రభుత్వ వాణిజ్య సంస్థద్వారా సమ్మయి చేయించగలమని మారంతారు.

అనంతపురం మునిసిపాలిటీ - ప్రకటన

ఈ క్రింద వివరించిన 1 నుండి 7 వరకుగల [illegible] సంఘ భవనముల ఆవరణ దుమములు, అడ్డెలు వసూలుచేసుకొను పాక్కును [illegible] వివరముల కెదురుగా చూపబడిన తేదీలలోను, కాలమందును, ఆ దినము పూర్తి కాకపోవడం మరునటి దినములందును, అనంతపురం మునిసిపాలిటీ ఎగ్జిక్యూటివ్ ఆథారిటీవారిని అందుకుగాను వారిచే అధికారముపొందిన మరియు కర

పశ్చిమగోదావరిజిల్లాలో సాంద్ర వ్యవసాయం

28% ధాన్యం అదికోత్పత్తి: వచ్చేఏడాది కార్యక్రమం వివరణ

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, ఫిబ్రవరి 28 పశ్చిమ గోదావరి జిల్లాలో అమలు జరుగుతున్న సాంద్ర వ్యవసాయపథకం క్రింద తాడేపల్లి గూడెంలో ఏర్పాటు చేయబడిన భూసార పరిశోధన కేంద్రము పని చేయడం మూడు నెలల్లో ప్రారంభమవుతుందని, ప్రచురణా సంస్థ ఒటి త్వరలో ఏర్పాటు చేయబడుతుందని శ్రీ అద్దంకి సుబ్రహ్మణ్యం తెల్పారు.

శ్రీ సుబ్రహ్మణ్యం సాంద్ర వ్యవసాయ విభాగం నిర్వహణాధికారి. ఈ పథకం క్రింద 1964— 65 లో అమలు జరుగనున్న కార్యక్రమాన్ని గత మంగళవారం పత్రికా విలేకరులకు వివరిస్తూ ఆయన ఇలా చెప్పారు!

"తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేయబడిన భూసార పరిశోధన కేంద్రం 3 నెలలో పని ప్రారంభిం బోతోంది. ఇందు కవసరమైన పరికరము, యంత్రము అన్నీ సమకూర్చబడనున్నవి.

జిల్లాలోని వ్యవసాయదార్లకు, ఈ రంగంలో ఆధునిక పరిశోధనల ఫలితాలను వెన్నటికప్పుడు అందజేస్తూ నూతన విధానముల పట్ల వారిఆసక్తి విజ్ఞానము కలిగించేందుకు, ఈ పథకం క్రింద వ్యవసాయదార్లకు కల్పించబడే సదుపాయములను వారికి తెలియచేయేందుకు ఈ పథకం క్రింద ప్రచురణా సంస్థ ఒకటి త్వరలో ఏర్పాటు కాబడనున్నది. ఈ సంస్థకు కావలసిన అధికారాలు, ముద్రణా యంత్రము, కేమెరాలు, వాని పరికరములు, అన్నీ మంజూరు కాబడినాయి.

మరో ముఖ్యమైన కార్యక్రమం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో 500 ఎకరాలనుండి 700 ఎకరాలవరకూ విస్తీర్ణంగల ప్రదేశంలోని క్షేత్రాలలో ఉత్పత్తి ఎంతవరకు పెంచగానికి వీలగునో అంతవరకూ పెంచేందుకు ప్రయత్నించడం. ఈ ప్రయత్నంలో ఆ ప్రాంతంలో అవసరమైన ఎరువులు మొదలైనవి వాడడమేకాక, స్థానికంగా ఉన్న పిటిపారుదల, మురుగు పారుదల, మొదలైన సమస్యలుకూడా పరిష్కరించ బడతాయి. తూర్పు చేయడం ద్వారా పంచాయితీ సమితి ప్రాంతంలోనూ ఈ విధమైన విధానములు అవలంబించి, ఉత్పత్తిని అత్యధిక స్థాయికి పెంచడానికి దోహదం చేస్తుంది.

జిల్లాలో ఎకరానికి 5, 6 బస్తాలు మాత్రం పండే బీద భూములు గల ప్రాంతాలనుకూడా ఎన్నికజేసి ఆ ప్రాంతాలలో పంటలవిధికం చేయడానికి, ప్రాంతీయమైన నీటి పారుదల, మురుగు పారుదల సమస్యల పరిష్కారానికి, వచ్చే సంవత్సరంలో ప్రత్యేక కార్యక్రమం అమలు జరుపబడుతుంది.

బావుల క్రింద వ్యవసాయంలో నీటిని వృధాచేయకుండా వాడుకోవడం, ఉన్న నీటితో అత్యధిక ప్రయోజనం సాధించే విధానాల అన్వేషించడంవిషయమై ఈ పథకం క్రింద ప్రత్యేక పరిశోధన కృషి జరుపబడుతోంది. ఈ పరిశోధనల ఫలితాలు చాలా సంతృప్తికరంగా ఉన్నాయి. కొన్నిచోట్ల ఈ విధంగా జల వినియోగం చేసే విషయం రైతులకు విశదీకరింపబడుతోంది.

ఈ జిల్లాలో దాళ్వా పరిపంటను, ప్రస్తుతం సాగుచేసే తరుణంకన్న, కనీసం 1 నెల ముందుగా సాగుచేసే విషయంలో జరుపబడుతున్న పరిశోధనలు ఈ సంవత్సరం కూడా కొనసాగింపబడతాయి. ఈ సంవత్సరం 125 పరిశీలనా క్షేత్రాలలో ఈ విధమైన వ్యవసాయం చేయబడింది. ఇదికాక రెతులే ఈ పద్ధతిని సుమారు 800 ఎకరాలలో అవలంబించియున్నారు."

"1960 వ సంవత్సరపు రెండవ పంట తరుణంలో ప్రారంభించబడిన ఈ పథకం 1963 ఆఖరుకు జిల్లాలోని 25 బ్లాకులు. లోగల యీవత్సు వరి పండించబడే విస్తీర్ణానికి, చెరుకు,అరటి,మిర్చి పొగాకు, వేరుసెనగ, పండ్లు, కూరగాయలపంటలనుకూడా విస్తరింపజేయబడినది. జిల్లాలోని ప్రతి రైతుకు, ప్రతి సంవత్సరం వ్యక్తి గత ఉత్పత్తి పథకాన్ని తయారుచేసి ఆ పథకం ప్రకారం అతనికి కావలసిన విత్తనములు, ఎరువులు, ఋణము, క్రిమి సంహార కౌషధములు సకాలంలో అతనికందించడమే ఈ పథకంలోని ప్రత్యేక విశిష్టత. ఎరువులు అందించడంలో కూడా, ప్రత్యేక పరిశీలనా కేంద్రాలలో గడించిన అనుభవాన్ని, వ్యవసాయరంగంలో ముందంజవేసి కృషి చేస్తున్న రైతుల అనుభవాలను భూసార పరిస్థితులను గమనించి ఏ ప్రమాణంలో ఎరువులు వాడాలో నిర్ణయించబడి రైతులకు సలహాలు ఇవ్వడము జరుగుతున్నది. ఈ సలహా కూడా తరుణాని ముందే ఏ గ్రామానికి, ఏ సహకార సంఘం ద్వారా ఎంత పరిపర కావాలో ఈ పథక నిర్వహణాధికారి నిర్ణయించి, జిల్లా సహకార మార్కెటింగ్ ఫెడరేషన్‌వారికి తెలియచేయడం, వారు జిల్లాలో అన్ని ప్రాంతాలలోనూ ఏర్పాటుచేసి, సహకార విక్రయశాలల ద్వారా వీనిని రైతులకు సకాలంలో అందజేయడం కూడా ఏర్పాటు చేయబడింది. ఈ పథకంక్రింద గావింపబడిన కృషి ఫలితంగా, ఒక్క సత్రజని ఎరువుల వాడకమేగాక, భాస్వరపు ఎరువుల వాడకం కూడా చాలా అధికమైంది. సస్య రక్షణ కార్యక్రమములు కూడా తీవ్రతరం చేయడం వలనను భూసార పరిశోధన జరిపించి, రైతులను తెలియజేయుట ద్వారాను, పంటలు క్రమంగా పెరుగుచున్నాయి. వరి విషయంలో ఈ పథకం జిల్లాలో పగుచున్న ఎకరానికి 11 బస్తాలుగా యున్న సరిపంట, 1963 నాటికి పగుచు ఎకరానికి 14 బస్తాలకు పెరిగింది. అనగా 28 శాతం అధికమైంది."

గాట్ ఒప్పందంలో సవరణలు

అమెరికా సూచన

జెనీవా, ఫిబ్రవరి 28 :—అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థిక, వ్యాపార అభివృద్ధుల ఆవశ్యకతను గుర్తించి 'గాట్' ఒప్పందాన్ని సవరించడం తగునని అమెరికా నేడు సూచించింది.

'గాట్' ఒప్పందం కుదిరినప్పుడు స్వతంత్రంగా లేని దేశాలు ఇప్పుడువన్నీ స్వతంత్రం అయినాయి. ఆ దేశాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ సవరణలు జరగాలని అమెరికా కోరుతున్నది.

అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి వస్తున్న సరుకులపై టారిఫ్ నిర్బంధాలను సౌకర్యమైనంత త్వరలో తొలగించాలని, ఆ దేశాలలో ప్రాంతీయ రాజ్యబంధాలు ఏర్పడటానికి అవకాశాలు కల్పించాలని అమెరికా సూచిస్తున్నది.

సింహళానికి చైనా వస్త్రాలు

హాంకాంగ్ ఫిబ్రవరి 28: 20 మిలియన్ రూపాయల విలువగల వస్త్రాన్ని ప్రతిగా సింహళానికి సరఫరా చేసేందుకుగాను సింహళ ప్రభుత్వాలు నేడు పెకింగ్‌లో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది. ఈ కాంట్రాక్టు కుదిరిన అనంతరం చైనా విదేశ వ్యాపార మంత్రి శ్రీ యే-చి-చువాంగ్ ఒక విందు చేశారు.

గ్రామీణ డిపాజిట్లు సమీకరణపై నివేదిక

మైసూరు స్టేట్ బ్యాంకు వాటాదార్ల సభలో వెంకటప్పయ్య ప్రకటన

బెంగుళూరు, ఫిబ్రవరి 28 దక్షిణ మండలంలో గ్రామీణ డిపాజిట్ల సమీకరణకు సంబంధించిన ప్రత్యేక సంఘం తమ నివేదికను సిద్ధం చేశారని స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీ బి. వెంకటప్పయ్య తెల్పారు.

నేడు ఇక్కడ స్టేట్ బ్యాంక్ ఆఫ్ మైసూరు వాటాదార్ల సమావేశములో మాట్లాడుతూ శ్రీ వెంకటప్పయ్య స్టేటు బ్యాంకుకు అనుబంధ బ్యాంకుగావున్న మైసూరు బ్యాంకుకు 1963 లో రు. 18.85 లక్షలు నికరలాభం వచ్చినట్లు ప్రకటించారు. ఆ త్రైతము సంవత్సరం నికర లాభము రు. 18.41 లక్షలు.

మూడు సంవత్సరాల క్రిందట అనుబంధ బ్యాంకుగా మారిన మైసూరు స్టేట్ బ్యాంకు ఈ సంవత్సరము స్వర్ణోత్సవము చేసుకుంటున్నది.

రు. 4.50 లక్షలు రిజర్వు నిధికి కేటాయించాలని, వన్నులకు లోబడి డివిడెంటును 10%గా నిలబెట్టాలని డైరెక్టర్లు సిఫార్సు చేసినట్లు శ్రీ వెంకటప్పయ్య వెల్లడించారు. లక్షు పరిశ్రమలకు మైసూరు బ్యాంకునుండి సహాయంపొందే సంస్థల సంఖ్య 1962 నుంచి 1963 కు 136 నుండి 151 అయినాయని చెప్పారు.



ఆకాశవాణి, మద్రాస్ కేంద్రంకోసము పెరీనాలో కొత్తగా నిర్మించిన భవనము. మైలాపూర్‌లో వివిధ భవనాలనుండి పనిచేస్తున్న ఆకాశవాణి అన్ని కార్యాలయాలు, డిపార్టుమెంట్లు ఒకే భవనములోకి మారాయి. దీనితో ఆకాశవాణి మద్రాస్ కేంద్రభవన నిర్మాణ కార్యక్రమంలో మూడవదశ పూర్తిఅయింది.

మద్రాసు వార్తలు

మద్రాస్ రబ్బరు ఫాక్టరీ ప్రగతి

మాన్స్‌ఫీల్డు టైరు కంపెనీ అధ్యక్షుని ప్రశంస

మద్రాసు, ఫిబ్రవరి 28 : "భారతీయులలో అభివృద్ధి లోకి రావటానికి కావలసిన శిక్షణ, దీక్ష, పని చేయాలనే కోరిక వున్నాయి." అని మాన్స్ ఫీల్డు టైర్ అండ్ రబ్బరు కంపెనీ అధ్యక్షుడు శ్రీ జేమ్సుహెచ్. హ్యూమన్ అన్నారు.

తమ గౌరవార్థము మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీ ఏర్పాటు చేసిన సత్కార సభలో మాట్లాడుతూ, మద్రాస్ రబ్బరు ఫ్యాక్టరీ సాధించిన పురోగతి పట్ల శ్రీ హ్యూమన్ సంతృప్తిని వెల్లడించారు. లోటు పాట్లను గమనించి సరి దిద్దుటకు వచ్చినట్లు, మద్రాస్ రబ్బర్ ఫాక్టరీకి చేయ గలిగిన సహాయం అంతా చేస్తామని ఆయన హామీ యిచ్చారు.

మద్రాస్ రబ్బర్ ఫాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. యం. మామెన్ మాపిళ్లై స్వాగతము చెప్పి, ఈ ఫాక్టరీ అభివృద్ధికి అనేక విధాలుగా సహకరించి, సలహా యిస్తున్నందుకు శ్రీ హ్యూమన్‌కు కృతజ్ఞత తెలిపారు. ప్రస్తుతము ఫాక్టరీలో 32 రకాల టైర్లు తయారు అవుతున్నట్లు తెలియ జేశారు.

పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్ అధ్యక్షోపన్యాసములో ప్రశంసనీయముగా పని చేస్తున్నందుకు మద్రాస్ రబ్బర్ ఫాక్టరీని అభినందించారు.

'మద్రాస్ రబ్బరుఫాక్టరీ పరిమాణములోనే గాక నాణ్యత విషయంలో కూడా లక్ష్యాన్ని సాధించింది. పరిశ్రమల స్థాపనకు అనేక చిక్కులు వున్నాయి. అందులో పరిపాయం లేని పరిశ్రమల ఏర్పాటులో చిక్కులు ఎక్కువగా వుంటాయి. శిక్షణ, వరికరాలు పెట్టుబడి లేనందున ఆశయాలు, ఆశయముగానే వుండి పోతున్నాయి. భారత దేశానికి అవసరమైన సహాయం చేసే స్థితి అమెరికాకు వుంది. పెట్టుబడి, సాంకేతిక సహాయం యింకా యింకా ఎక్కువగా జరగడము అవసరం. మాన్స్ ఫీల్డు మద్రాస్ రబ్బరు ఫాక్టరీకి చాలా సహాయం చేస్తోంది. మా దేశము ప్రజల కోసం అనేక సిద్ధాంతాలు, మాటలు చెప్పుతూ వుంటారు. వానిని చూచి బెదిరి పోవనవసరము లేదు. పెట్టుబడి పెట్టుటకు నిర్ణయంగాముందుకురావచ్చు" అని శ్రీ వెంకట్రామన్ అన్నారు.

జనరల్ సేల్సు మేనేజరు శ్రీ పి. వలంపందన సమర్పణ చేశారు.

శాంతికి ఆహారం

అమెరికన్ బృందంరాక

మద్రాసు, ఫిబ్రవరి 27 — అమెరికాలో లభిస్తున్న పదార్థాల శుద్ధి, పంపకం అమ్మకం రంగాల ప్రముఖులు వల్లురు ఈ వారం మద్రాసు వచ్చారు. వీరు ఈ ప్రాంతంలో శాంతికి ఆహార పథక కార్యక్రమాలు ఎటా ఏని చేస్తున్నదీ పరిశీలిస్తున్నారు. వీరి వెంట అంతర్జాతీయ శాంతికి ఆహారం పథకం అసిస్టెంటు డైరక్టరు లియోన్ ఏ. షెర్బర్ కూడా వచ్చారు.

ఈ బృందంలోని సభ్యులు పేర్లివి: స్టాప్ అండ్ స్టాప్ కంపెనీ (మేనచుపెట్సు) ఉపాధ్యక్షుడూ, జనరల్ మేనేజరూ అగు ఇర్వింగ్ డబ్ల్యు. లాల్, సుప్రీం మార్కెట్సు కంపెనీ అధ్యక్షుడు (డార్నెస్టర్, మేనచుపెట్సు) పాల్ జె. సిఫ్రీనో హాస్టర్డ్ అండ్ బ్రదర్స్ కంపెనీ (పోర్టు లెండు, మేన్) అధ్యక్షుడు వాల్టర్ ఎస్. విట్టియర్, స్టాప్ అండ్ స్టాప్ కంపెనీకి, హాస్టర్డ్ బ్రదర్స్ కంపెనీ మార్కెటింగు సలహాదారు అగు విలియం యూపిల్ బామ్ (బెల్మాంట్, మేనచుపెట్సు).

వీరు మద్రాసులో, పి. యుల్. 480 పథకం మద్రాసు వచ్చిన సరుకుల రవాణా, నరుకుల రవాణా, విద్య, వంపిణీ, వినిమయాలను గురించి పరిశీలన జరిపారు. ముఖ్యంగా పి. యుల్. 480 మూడవ అధికరణం క్రింద స్వచ్ఛంద సంస్థలు పాటశాలలకూ, కుటుంబాలకు, తదితర సంస్థలకు పంచిపెట్టే ఆహార పదార్థాల గురించి ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారు.

ఈ పరిశీలన పర్యటనకూ, వీరు నల్లురూ స్వచ్ఛందంగా అంగీకరించారు. వీరు రెండు వారాల క్రితం ఇండియా వచ్చి ఢిల్లీలో ఈ పరిశీలన గావించారు. అమెరికా ప్రెసిడెంటు నియమించిన శాంతికి ఆహార పథకపు విస్తృత సలహా సంఘ సభ్యులలో వీరు కొందరు. అన్నారికా ఆహార పరిశ్రమ ప్రముఖులతో ఈ సలహా సంఘం ఏర్పాటు చేయ బడింది. ఈ కార్యక్రమం ఎట్లా పని చేస్తున్నదీ పరిశీలించటం అవసరమనుకొన్న చోట దానిని మెరుగు పరచటానికి సిఫార్సులు చేయటం వీరి పని.

ఈ బృందంలో మిస్ హెలన్ జె. కిసీ కూడా ఉన్నారు. ఈమె ఢిల్లీలో పి. యుల్. 480 మూడవ అధికరణ కార్యక్రమాల సహాయ అధికారి.

న్యూ కాలేజి ప్లానింగ్ ఫోరం వీడ్కోలు సభ

మద్రాసు, ఫిబ్రవరి 27 : న్యూ కాలేజి 'ప్లానింగ్ ఫోరం' వీడ్కోలు సభ నేటి సాయంత్రం ప్రిన్సిపాల్ శ్రీ సయ్యద్ అబ్దుల్ వహీబ్ బుఖారీ అధ్యక్షతన జరిగినది. విద్యార్థి శ్రీ ఖలీఫాతో ప్రార్థనావంతరం ఫోరం స్టూడెంట్ చైర్-చేర్మన్ శ్రీ సి. ఎన్. రామానుజం ప్రధాన అతిథికి, ప్రిన్సిపాల్‌కు స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "మనం చాలా చేయజాలకపోయాము. ఎన్. సి. సి. నిర్బంధమయినందున, అనుబంధంగావున్న కార్యకలాపాలను తగ్గించరాదు" అన్నారు. ప్రధాన అతిథి (ప్రెసిడెన్సీ కాలేజీలో ఆర్థిక శాస్త్ర ప్రధానాచార్యులు) శ్రీ ఎస్. వేలాయుధంను ఉపన్యసించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు. శ్రీ వేలాయుధం ప్లానింగ్ ఫోరం సభ్యులైన విద్యార్థులకు వర్తిఫికెట్లు పంచిపెట్టి, "చేస్తేదానిని ఆచరించే మీ ప్రిన్సిపాల్‌లాంటి వారినుండి యువకులైన విద్యార్థులు నేర్చుకోవాలనీ,ప్రిన్సిపాల్‌తో సంబంధము పెట్టుకోవడం మీ విద్యార్థులలో ప్రతిఒక్కరు అలవర్చుకోవాలి" అన్నారు. తరువాత "ఆర్థికాభివృద్ధికి విద్య" అన్న విషయంపై ప్రసంగిస్తూ, ప్రజల సహకార ఫలితమే ప్రణాళిక అని తెలుసుకోవాలనీ, దేశ ఆర్థికాభివృద్ధికి రోడ్లు తదితర వస్తుసంపదతోపాటు ప్రజల గుణశీల నైపుణులు ముఖ్యమనీ, ప్రణాళికనుగూర్చి ప్రజలు తెలుసుకునేట్లు చేయడం ముఖ్యమనీ, విద్యకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చి, ఎక్కువ ఖర్చు చేయడం తప్పనిసరి అనీ శ్రీ వేలాయుధం అన్నారు. ప్రధాన అతిథిని, ప్రిన్సిపాల్‌ను ఎన్. సి. సి. విద్యార్థి పూలమాలలంకృతులను చేశారు. విద్యార్థి శ్రీ అజీజ్ వందనసమర్పణ చేశారు. అనంతరం తేనీటివిందు, సంగీతకచేరీ జరిగినవి.

సంఘసేవా సంస్థలకు రు 6 వేలు విరాళాలు

రాజమండ్రిపురపాలకసంఘం మంజూరు : సాధారణ సమావేశంలో నిర్ణయాలు

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, ఫిబ్రవరి 28 : విశ్రాంతిపుర క్షయనివారణ కేంద్రానికి రు. 3000 లతో సహా 10 సంఘసేవా సంస్థలకు రు. 6050 లు విరాళాలను రాజమండ్రి పురపాలక సంఘం మంజూరు చేసింది.

రాజమండ్రి పురపాలక సంఘ సాధారణ నెలవారీ సమావేశము మొన్న సాయంత్రము ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ అధ్యక్షతను మూడుగంటల కాలము జరిగింది. 125 విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.

అందులో ముఖ్యము: మున్సిపాలిటీలు పన్నులతోబాటు వసూలుచేసే ఇచ్చే కైబరీ రుసుము చాలా పెద్ద మొత్తము ఇస్తూవున్నా— ఆ మొత్తంపై సక్రమంగా ప్రయోజనకరంగా నిర్వహింపబడనటువంటి జిల్లా కైబరీ అధారిటీ పెత్తనము చేయుట అసంతృప్తికరంగా ఉన్నదంటూ—ఏ మున్సిపాలిటీ అవసరాలోని కైబరీలు వాటికి వచ్చిగంచిఉరుసుము ఆపట్టణంలో ఖర్చు చేయుట కవకాశ మివ్వాలని ప్రభుత్వానికి వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులు విగ్రహ ప్రతిష్ఠాపనకు అదనంగా ఖర్చు రు. 2400లు (సుమారు ఇనుపఓవల ప్రహరీకి) మంజూరు చేశారు.

పట్టణంలో పురపాలక సంఘం నిర్వహించే సంస్థల భవనాల నిర్మాణమూ మరమ్మతులకూ, కొత్త రోడ్లు, మురుగు కాల్వల కట్టడానికీ, మొత్తము 10 పనులకు రు. 39,516 లకు కాంట్రాక్టు ఇందర్లు ఆమోదించారు.

"గోదావరినదిపై కలవ అడితీ ప్రాంతమున నదిప్రవాహము లేనందుననూ, వెదురు తెప్ప లుండుటవేతనూ, నీటిపేట, అర్యాపురం లలోవున్న ప్రజలకు దోమలబాధ విపరీతంగా యుండుటవలన, ఆ బాధను తగ్గించుటకై వెదురు తెప్పలపై మలేరియల్ 'బి' ఆయిల్ చల్లించుటకు 10 మంది తాత్కాలిక మజ్దూర్లను పని 1000 టీటర్లు ఆయిలూ నాలుగు నెలల వర్యంతం మంజూరు చేయమన్న ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ కుమారి పరోజినీదేవి సూచనను అంగీకరించి మంజూరుచేశారు. (స్వ. వి.)

నీగ్రోకు పెద్ద ఉద్యోగం

అమెరికా సమాచార వ్యవస్థకు డైరెక్టర్‌గా రోవాన్ ప్రమాణ స్వీకారం

వాషింగ్టన్, ఫిబ్రవరి 29 : అమెరికా సమాచార వ్యవస్థ డైరెక్టర్‌గా శ్రీ కార్ల్ రోవాన్ పదవిని స్వీకరించారు.

శ్రీ రోవాన్ నీగ్రో. అమెరికా ప్రభుత్వంలో ఉన్నతోద్యోగంలో ఉన్నారు. ఈయన నేత నిన్న అధ్యక్షుడు శ్రీ జాన్‌సన్ ప్రమాణ స్వీకారం చేయించాడు.

అమెరికా అధ్యక్షుని మంత్రి మండలితో సహవంక్తిని కూర్చోగల అధికారం ఇప్పుడు చరిత్రలో ప్రథమవర్ణీయం తనినీగ్రోఉద్యోగికి లభిస్తున్నది. అట్లాగే అమెరికా భద్రతను గురించి ఆలోచించే ముఖ్యసంస్థ, జాతీయ భద్రతామండలిలో గూడా శ్రీ రోవాన్ కూర్చుంటారు. ఇదికూడా అమెరికా చరిత్రలో అపూర్వమైన విషయమే.

ముతక బియ్యానికి కంట్రోలు ధర

—వర్తకవర్గాల ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 29 : అక్కుళ్ళు తదితర ముతకబియ్యాలకు ధరల కంట్రోలు పాటించాలని అహారధాన్యాల టోకు, చిల్లర వర్తకులు నిన్న జరిగిన సమావేశంలో ఏకగ్రీవముగా నిర్ణయించారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రారంభంలో శ్రీ కొత్తూరి సీతయ్యగుప్త ప్రభుత్వం జారీచేసివున్న వివిధ ఉత్తర్వులను వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్లమధ్య ఇంతకుముందు కలుసుకుని మాట్లాడామన్నారు. అక్కుళ్ళు నిర్ణీతధరమింది అమ్మితే కఠినచర్య తీసుకోబడగలదని ప్రభుత్వం హెచ్చరించినట్లు తెలిపారు. శ్రీ బలరామిరెడ్డి ప్రసంగిస్తూ ధరలు నిలకడగావుంచడంలో ప్రభుత్వంతో సహకరించవలసిందిగా వర్తకులకు విజ్ఞప్తిచేశారు. ఉల్లంఘన జరిగితే తీవ్ర చర్యలు తీసుకొంటామని సూచించారు. శ్రీ సత్యనారాయణగుప్త, శ్రీ తొకర్సీలాల్ కపాడియా ప్రభృతులు ప్రసంగించారు.

కిలో 60 న. పై. క్వింటాల్ రు. 60 చొప్పున అక్కుళ్ళు అమ్మగలమని చిల్లరవర్తకులు హామీనిచ్చారు. ఆ విధంగా బోర్డులు వుంచగలమన్నారు. సికింద్రాబాదు టోకు, చిల్లర, వ్యాపారులుకూడా అంగీకారం తెలిపారు. మార్చి 1 నుంచి ఈ ధరలకు అమ్మకాలు. బియ్యం అమ్మకానికి సంబంధించిన నిండికేట్లు రెండు ఏర్పడి చిల్లర వర్తకులు క్వింటాల్ రు. 7 చొప్పున నష్టపోతారని తెలిపింది.

సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు

పసల సూర్యచంద్ర రావు ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి 27: శ్రీ పసల సూర్యచంద్రరావు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

నేడు జరిగిన సర్వసభ్య సమావేశానికి సాంకేతిక విద్య డాయింటు డైరెక్టరు శ్రీ టి. ఆర్. దాసు అధ్యక్షత వహించి ఎన్నిక జరిపారు.

1963—64 సంవత్సరానికి కార్యదర్శి నివేదికను ఆమోదించిన తరువాత ఈ క్రింది వారిని కోఆప్టు చేసుకున్నారు.

సభ్యులు: శ్రీ యు. గోపాలకృష్ణశర్మ శ్రీ జి. (త్యాగబ్రహ్మ గానసభ గుంటూరు), వెంకన్న పంతులు (విజయ త్యాగరాజ సంగీత సభ ,విశాఖపట్నం)

రాయలసీమ: శ్రీ ఆర్.బి. రామకృష్ణం రాజు ((శ్రీరామవిలాస సభ చిత్తూరు), శ్రీ ఎ. బలరామయ్య (రామకళామందిర్, గుంటకల్లు)

తెలంగాణా: శ్రీ ఎ. నాగేశ్వరరావు (న్యూపూర్ణానంద డ్రమెటిక్ అసోసియేషన్ హైదరాబాద్)

అకాడమీ అధ్యక్ష పదవికి శ్రీ సూర్యచంద్రరావు పేరును పద్మశ్రీ స్థానం నరసింహారావు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను సర్వసభ్య మండలి ఏకగ్రీవముగా ఆమోదించారు.

మరొక తీర్మానముద్వారా ఉపాధ్యక్షుని, కార్యవర్గ సభ్యులను ఎంచుకునే అధికారమును అధ్యక్షునికి ఇచ్చారు. (శ్రీ యుతులు సద్మశ్రీ స్థానం నరసింహారావు, బందా కనకలింగేశ్వరరావు, ఎ. ఆర్. కృష్ణ, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, శ్రీ మతులు కాటూరు లీలావతి, ఎ. పూర్ణిమ, శ్రీ పాటూరి మధుసూదనరావు నూతన అధ్యక్షుని అభినందించారు.

శ్రీ యం. ఆనందం వందన సమర్పణ చేశారు.

బీచ్‌కాండీ ఈత కొలనువద్ద ప్రతికూల ప్రదర్శనం

బొంబాయి, ఫిబ్రవరి 28: యూరోపీయన్లకు తప్ప ప్రవేశంలేని బీచ్‌కాండీ ఈతకొలనుమీద వర్ణవివక్షతను తొలగించాలని కోరుతూ పాతిక మంది ఇవ్వాళ రోజల్లా ప్రదర్శనం జరిపారు.

కానీనవభ్యుడు, కార్పొరేషన్ సభ్యుడు మొదలైన ప్రముఖులుకూడా ఇందులో పాల్గొన్నారు. ఈ కొలను 87 ఏండ్లనుంచీ పూర్తిగా యూరోపీయన్ యాజమాన్యంలో వుంది.

బహుమతిబాండ్ల డ్రా

మద్రాస్, ఫిబ్రవరి 29: మూడునెలల కొకసారితిసే బహుమతి బాండ్ల డ్రా మార్చి 2 వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ స్థలాల్లో జరుగుతుంది.

రు 5 ల నిలువ

1 AV; AX. రిజర్వుబ్యాంకు 4 వ అంతస్తు, పోస్ట్ బీచ్‌రోడ్డు

2 AL; AW రిజర్వు బ్యాంకు మూడవ అంతస్తు

3 AY; AZ. రిజర్వుబ్యాంకు రెండవ అంతస్తు.

శత్రుగూఢచారి నిర్బంధం

20 పేలుడు వస్తువులు స్వాధీనం

గౌహతి, ఫిబ్రవరి 29: భూటాన్ సరిహద్దునగల డర్రాంగ్‌నుంచి బస్సులో వస్తున్న ఒక వ్యక్తిని ఈ నమీపంలోని రంగేయా బస్సుస్టాండులో పోలీసులు పట్టుకొన్నారు.

అతనివద్ద 20 పేలుడు వస్తువులు వున్నాయి. 350 రూపాయల భారతనాణాలు వున్నాయి. శత్రు గూఢచారి అనే అనుమానంతో అతణ్ణి అరెస్టుచేశారు. తనపేరు కరణ్:బహదూర్ చేత్రి అని అతడు చెప్పాడు. దర్యాప్తు జరుగుతోంది. సరిహద్దు ప్రాంతాన కనా అధికం చేయబడింది.

మండల కాంగ్రెస్ సంఘాల ఎన్నికలు

తెనాలి, ఫిబ్రవరి 24 ఇంటూరు, తెనాలి సీసీ విడియోజక వర్గలోని క్రింది మండలాల కాంగ్రెసు కార్యవర్గాలకు ఎన్నికైన వారి వివరాలు

1 మిందూరు మండలం కో—ఆప్షన్ సభ్యులు: కూరపాటి సుబ్బయ్య, ప్రసాదపు వెంకయ్య, కొనవ సీతా రాములు,కార్య నిర్వాహక వర్గం. శ్రీయుతులు పంచా రామకృష్ణయ్య, (అధ్యక్షులు) కొమరవోలు శ్రీరామమూర్తి (ఉపాధ్యక్షులు) అంబటి అంకమ్మ (కార్యదర్శి) ముత్తినేని నాగయ్య, పీదపూడి కోటిరెడ్డి, ఉయ్యూరు శివకోటిరెడ్డి, కొనవ సీతారామయ్య, మందలపు చంద్రమౌళీశ్వరరావు (సభ్యులు)

2. మోదుకూరు మండలం: కో—ఆప్షన్ సభ్యులు: కోడె లలితమ్మ, మాదాల వీరాస్వామి, వీరంకి వీరాస్వామి, కార్య నిర్వాహక వర్గం: సర్వశ్రీ మన్నే శివిరెడ్డి (అధ్యక్షులు) అన్నిదేరు చళపల్లిరావు (ఉపాధ్యక్షులు) కొత్తపల్లి రామయ్య (కార్యదర్శి) కొత్తపల్లి నాగేశ్వరావు గుత్తికొండ రామిరెడ్డి, కల్లూరి శ్రీరంగ నాయకులు, గోగినేని వెంకటేశ్వరరావు, కోడె సాంబయ్య(సభ్యులు)

3. ఇంటూరు మండలం: కో—ఆప్షన్ సభ్యులు: కొత్తపల్లి దేవదానం, గోవాడ వీరయ్య, వెలుపోలు విమల, కార్యనిర్వాహక వర్గం: సర్వశ్రీ కొత్తపల్లి వెంకట సుబ్బయ్య (అధ్యక్షులు)వజ్రాల శేషిరెడ్డి (ఉపాధ్యక్షులు) లాంచిన గంగయ్య (కార్యదర్శి) కొత్తపల్లి వెంటరమణయ్య, శేకూరు సీతారామయ్య, వజ్రాల లక్ష్మీనారాయణ లాం వెంకటేశ్వరరావు, కె. బి. యస్.నారాయణ(కార్యవర్గ సభ్యులు)

4. జంపని మండలం: కో—ఆప్షన్ సభ్యులు: షేక్ గారిబ్ సాహెబ్, తోట రత్నయ్య: ఈటుకూరు నాగమ్మ, కార్య నిర్వాహక వర్గం: సర్వశ్రీ వేములపల్లి నాగేశ్వరావు (అధ్యక్షులు) చల్లపల్లి వెంకయ్య (ఉపాధ్యక్షులు) పేరా వీర రాఘవయ్య (కార్యదర్శి) సుంకర శ్రీరంగం, పాములపాటి వెంకటసుబ్బయ్య, యలవర్తి రాధాకృష్ణమూర్తి, దూలిపాళ సత్యనారాయణ దేవభక్తుని కుటుంబరావు (కార్యవర్గ సభ్యులు).

5. చావలి మండలం: కో—ఆప్షన్ సభ్యులు: కుంచె పిచ్చయ్య, వేమూరు ఏసోబు, దాది అన్న పూర్ణమ్మ కార్యనిర్వాహక వర్గం: సర్వశ్రీ కోడపాటి వెంకట్రామయ్య (అధ్యక్షులు) కోగంటి పద్మనాభయ్య (ఉపాధ్యక్షులు) మక్కువల్లి సూర్య నారాయణ (కార్యదర్శి) విమ్మలొలకల బసవ నారాయణ, అల్లూరి పేర గురుమూర్తి కొండిశెట్టి కోటి నాగయ్య, లంకపల్లి రామయ్య, పోమపుతు వెంకటేశ్వర్లు (కార్యవర్గ సభ్యులు)

తెనాలి పి. సి. సి.

తెనాలి 1వ మండలము: కో—ఆప్షన్ సభ్యులు— కళ్యాణం వీరయ్య, పూసపాటి మంగమ్మ, గరిమెళ్ళ జేమ్సు. కార్యనిర్వాహక వర్గము; (శ్రీయుతులు పిన్నూరు కైలాసపతి(అధ్యక్షులు) చెన